# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 01 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 204 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:22 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్,నవంబర్ 30 (ప్రజాజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితుల య్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన

మిగతా 2లో..

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

**ఏఈఈ నిఖేష్ కుమార్ అక్రమాస్తులు రూ.150 కోట్లకు పైనే**

హైదరాబాద్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఏసీబీ వలకు భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్

మిగతా 2లో..

# డీప్‌ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..

## డీప్ ఫేక్ ల వల్ల విపరిణామాలు

- ఏఐ టెక్నాలజీని చెడు కోసం వినియోగిస్తున్నారు
- సెలెబ్రిటీల పరువు తీయడానికి వాడుకుంటున్నారు
- కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు
- మతాల మధ్య చిచ్చు పెట్టడానికి డీప్ ఫేక్ ల ఉపయోగం
- ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి
- డేటా సైన్స్ సమిట్‌లో కీలక అంశాలు



హైదరాబాద్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి): మారిన టెక్నాలజీతో పాటు మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకొని డీప్ ఫేక్ వీడియోలను రూపొందిస్తూ కొందరు ఫేక్ వీడియోలను తయారు చేస్తున్నాయి. అయితే ఇలాంటి వీడియోలను అడ్డుకునే అవసరం వచ్చిందని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి చెప్పుకొచ్చారు.

మిగతా 12లో..

## అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

**పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

న్యూఢిల్లీ,నవంబర్ 30 (ప్రజాజ్యోతి): ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవా ల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల

మిగతా 12లో..



## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

**ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్**

ఆసిఫాబాద్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్నిరోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్ నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న

మిగతా 12లో..



# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

## ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ

## రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?

సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు.మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమంలో కాంగ్రెస్ సర్కార్ రైతులకు భారీ శుభవార్త చెప్పింది. వివిధ కారణాలతో రుణమాఫీ కాని 3.14 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రూ.2,747 కోట్లు నిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు ఖాతాల సమస్యలు పరిష్కరించి రుణమాఫీ పూర్తి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?

**మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి**

మహబూబ్‌నగర్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి): గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు.

మిగతా 2లో..

## రాష్ట్ర ప్రయోజనాలకు వీసమెత్తు నష్టం రావద్దు

- కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ వాటాలను దక్కించుకోవాలి
- ట్రిబ్యునల్ ఎదుట సమర్థవంతమైన వాదనలు వినిపించాలి
- అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నీటి పారుదల శాఖ అధికారులతో సిఎం సమీక్షా

**రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చ**

హైదరాబాద్,నవంబర్ 30(ప్రజాజ్యోతి): కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ వాటాలను దక్కించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు వీసమెత్తు నష్టం వాటిల్లకుండా ట్రిబ్యునల్ ఎదుట సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన రికార్డులు, ఉత్తర్వులు, అవసరమైన సాక్ష్యాధారాలన్నీ సిద్ధంగా ఉంచాలని నీటి పారుదల శాఖ అధికారులను, న్యాయ నిపుణులను అప్రమత్తం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిగతా 2లో..

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి): తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యాభర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది.

మిగతా 12లో..




# సంపాదకీయం

## తెలంగాణలో ప్రధాన పార్టీలకు పంచాయతీ పరీక్ష

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పూర్తయింది. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ముహూర్తం నిర్ణయించినట్టు పక్కా సమాచారం. అంతా అనుకున్నట్టు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ విడుదలవుతుంది. సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి, మూడు దశల్లో ఎన్నికలు పూర్తిచేస్తారు. దాంతో ప్రధాన పార్టీలు రెండు నెలల్లో జరిగే స్థానిక సమరానికి సిద్ధమవుతున్నాయి. రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష. నగారా మోగగానే అవి మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఊహించని ఫలితాలు సాధించగా..భారత రాష్ట్ర సమితి మాత్రం చావు దెబ్బతిన్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతోంది. తన బలాన్ని తిరిగి కూడగట్టుకునే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కలుగుతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన గులాబీ పార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకునేందుకు ఇది గొప్ప అవకాశం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్ఎస్. ఇక పాలక కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలనుకుంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది. అధికారంలోకి రాగానే స్థానికసంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను సవాల్‌గా భావిస్తోంది. ఇవి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు రెఫరెండం లా మారబోతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం ఉందని నిరూపించుకోవా లంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది. ఒకరికిద్దరు కేంద్రమంత్రులున్నా పార్టీ రాష్ట్ర సారథిపై నాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలుకావటంతో త్వరగా కొత్త అధ్యక్షుడెవరో తేలిస్తే ఎన్నికలకు సిద్ధంకావచ్చంటోంది ఆ పార్టీ కేడర్. మొత్తానికి తొమ్మిదినెలల గ్యాప్ తర్వాత మళ్లీ తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలుకాబోతోంది. గల్లీదాకా పార్టీజెండా ఎగిరే ఎన్నికలు కావటంతో మూడు ప్రధానపార్టీలకూ అత్యంత కీలకం కాబోతున్నాయి. ప్రస్తుతం, ప్రత్యేక అధికారులు గ్రామ పాలనను చూస్తున్నారు. దాంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. కులగణన తర్వాత లోకల్ బాడీల్లో బీసీల రిజర్వేషన్లు పెంచి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. దాని ప్రకారం కులగణన ప్రక్రియలో భాగంగా సర్వేను దాదాపు పూర్తి చేసింది. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను నియమించగా.. జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. ఈ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి బీఆర్ఎస్, బీజేపీని క్షేత్ర స్థాయిలో ఖతం చేయాలన్న వ్యూహంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సాధ్యమైనన్ని ఎక్కువ స్కీమ్స్ ను అమలు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతు భరోసా సాయం, పెన్షన్లను పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. మరో వైపు మహిళలకు నెలకు రూ.2500 అందించే స్కీమ్ ను సైతం అమలు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం నిధుల సమీకరణ, గైడ్ లైన్స్ రూపకల్పనపై అధికారులు ఫోకస్ పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పథకాల లబ్దిదారుల ఓట్లలో స్థానిక సంస్థలపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలన్నది ప్రభుత్వ ఎ÷-లాన్ గా తెలుస్తోంది. రాష్ట్రంలో 32 జిల్లాలు, 538 మండలాల పరిధిలో 12,867 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరిపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,67,33,584 ఓటర్లు ఉండగా.. అందులో పురుష ఓటర్లు 82,04,518 మంది, మహిళా ఓటర్లు 85,28,573 మంది, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లు 493 మంది ఉన్నారు. ఒక దశలో నాలుగు వేల పంచాయతీల చొప్పున మూడు దశల్లో ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

## రాష్ట్ర ప్రయోజనాలకు వీసమెత్తు నష్టం రావద్దు

మొదటిపేజీ తరువాయి..

ఆ శాఖ ఉన్నతాధికారులు, న్యాయనిపుణులతో నీటి పారుదల ప్రాజెక్టులు, తాజా పరిస్థితులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో సాగునీటి పరిస్థితి, కృష్ణా గోదావరి జలాలపై ఉన్న అంతరాష్ట్ర వివాదాలు, నీటి వాటాల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర పునర్వ్యవస్తీకరణ చట్టం ప్రకారం ఆంధ్ర, తెలంగాణల మధ్య నీటి వాటాలు, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై త్వరలోనే బ్రజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట రాష్ట్రాలు తమ వాదనలు వినిపించడానికి అవసరమైన సమగ్ర వివరాలను సిద్ధంగా ఉంచాలి. కృష్ణా నదీ పరివాహక ప్రాంతం తెలంగాణలో 70 శాతం. ఏపీలో కేవలం 30 శాతం ఉంది. అదే నిష్పత్తి ప్రకారం 1005 టీఎంసీల్లో 70 శాతం నీటి వాటా తెలంగాణకు దక్కేలా వాదనలు వినిపించాలి. పోలవరం ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను ఏపీ కృష్ణా డెల్టాకు వినియోగిస్తున్నందున, బదులుగా నాగార్జునసాగర్ ఎగువన 45 టీఎంసీలు తెలంగాణకు నీటి కేటాయింపులున్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆ నీటి వాటాను ఎగువన ఉన్న ప్రాజెక్టుల ద్వారా వినియోగించుకునే ప్రణాళికను అమలు చేయాలని అన్నారు. ట్రిబ్యునల్ నీటి వాటాల పంపిణీ పూర్తి చేసేంతవరకు బోర్డుల జోక్యం ఉండకూడదని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించాలని అన్నారు. వివిధ ప్రాజెక్టుల ద్వారా కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ కోటాకు మించి ఎక్కువ నీటిని తరలిస్తుందన్న విషయంలో నీటి ప్రవాహాన్ని శాస్త్రీయంగా లెక్కించడానికి టెలిమెట్రీ విధానం ద్వారా మానిటర్ చేయాలి. నీటి వినియోగంలో అన్యాయం జరక్కుండా కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులన్నింటి ద్వారా ఏ రాష్ట్రం ఎన్ని నీళ్లు వినియోగిస్తుందన్న లెక్కలు తీయాలి.శ్రీశైలం, పోతిరెడ్డిపాడు, బంకచెర్ల హెడ్ రెగ్యులేటరీ, తెలుగు గంగ, కేసీ కెనాల్, హంద్రీ నివా, గాలేరు నగరి, వెలుగోడు ప్రాజెక్టుల నుంచి ఎంత నీటిని తరలిస్తున్నారనే వివరాలన్నీ రికార్డు చేయాలి. తారామ ప్రాజెక్టు, సమ్మక్క బ్యారేజీకి అవసరమైన అనుమతులు తీసుకోవాలి. పూర్తి ఆయకట్టుకు నీరందించేందుకు అవసరమైన పనులన్నీ తొందరగా చేపట్టాలి. తెలంగాణ ప్రాజెక్టులు, నీటి వాటాలకు సంబంధించి అన్ని వేదికలపైనా సమర్థంగా వాదనలు వినిపించేందుకు 2014 నుంచి ఇప్పటివరకు జారీ అయిన జీవోలు, తీర్పులే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఉత్తర్వులు, మెమోలు, ప్రాజెక్టుల డీపీఆర్‌లు, అప్పటి నుంచి నీటి వాటాల్లో రాష్ట్రానికి జరిగిన నష్టాలపై సమగ్రంగా నివేదిక తయారు చేయాలని సూచించారు.

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

మొదటిపేజీ తరువాయి..



పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.



# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే



మొదటిపేజీ తరువాయి..

రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందిరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.

# తమిళనాడును వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

**కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి**

**భారీ వర్షాలతో చెన్నై అతలాకుతలం**

**భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం**

**9 జిల్లాలలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు**

**9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటన**

చెన్నై, నవంబర్ 30(ప్రజాజ్యోతి): ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీంఎ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు. అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు. నైరుతి బంగాళాఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70-80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చిమ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది. . తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే, చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలు, రాణిపేట్, తిరువణ్ణామలై, వేలూరు, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, తిరువారూర్, మైలాడుతురై, నాగపట్నం జిల్లాలు, హేకరాయ్‌లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరుచిరాపల్లి, పుదుకోట్టై, కరూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.



## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

మొదటిపేజీ తరువాయి..

నివాసంలో ఏసీబీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. నిఖేష్ ఇంటితో పాటు బంధువుల నివాసాలలో 25 నుంచి 30 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఏసీబీ ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖేష్ కుమార్ ఆస్తుల విలువ రూ.150 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అక్రమాస్తుల కేసులో ఏఈఈ నిఖేష్ కుమార్ కు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని 25 ప్రదేశాలలో ఏసీబీ దాడులు చేసింది. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. నిఖేశ్ కుమార్ గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో మే నెలలో జైలు పాలయ్యారు. ఈ కేసు విచారణలో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ దాడులు చేపట్టింది. ఏసీబీ వెలికితీసిన ఆస్తులలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. నిఖేశ్ కుమార్‌ను ఈ ఏడాది మేలో ఒక ప్రత్యేక కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా మణికొండలో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి అనే ఫిర్యాదుదారుడి నుంచి ఏఈఈ నిఖేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. భన్సీ లాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కె. కార్తీక్ , సర్వేయర్ పి. గణేష్ సర్వేయర్ తో కలిసి రూ. 1,00,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మణికొండలోని నెక్నాంపూర్‌లో ఓ నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్‌వోసీ ఇచ్చేందుకు, ఫార్వార్డ్ చేయడానికి అధికారులు రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో అప్పటికే రూ.1,50,000 అడ్వాన్స్‌గా చెల్లించగా, మిగిలిన రూ.1,00,000 అందజేస్తున్న సమయంలో ఏసీబీ దాడి చేసింది. సర్వేయర్ గణేష్ సర్వే చేయడానికి రూ. 40,000 డిమాండ్ చేసి లంచం తీసుకున్నాడు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ...నిఖేష్ కుమార్ ఆస్తులపై ఆరా తీసింది. నిఖేష్ కుమార్ నివాసం, అతడి సన్నిహితుల ఇళ్లపై నిఘా పెట్టి శనివారం ఉదయం 6 గంటల నుంచి హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాలలోని 30 వరకు చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. ఏసీబీ సోదాల్లో భారీగా వ్యవసాయ భూములు, భవనాలు, భారీగా బంగారం, ఫామ్ హౌస్ ఇతర ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. ఏసీబీ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.100 -రూ.150 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిఖేష్ కుమార్ అనుమతులు ఇచ్చినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, రాజేంద్రనగర్, మణికొండ పరిధిలో నిఖేష్ భారీగా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఆయన పేరిట మూడు ఇళ్లు, రూ.80 కోట్ల ఫామ్ హౌస్‌లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కేసులో సస్పెండ్ అయిన నిఖేష్ ప్రస్తుతం ఇంటి వద్దే ఉన్నా... ఆయనపై వరుసగా ఫిర్యాదులు రావడంతో ఏసీబీ దాడులు చేపట్టింది.

# జర భద్రం బిడ్డో పులి ఉంది!

- **అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అటవీశాఖ అధికారులు.**
- **రోజుకి ఒకరి పైన పులి దాడి విగత జీవులుగా మారుతున్న రైతులు,కూలీలు**

సిర్పూర్(టి)ప్రజాజ్యోతి,నవంబర్ 30.

గత కొద్దిరోజులగా సిర్పూర్ మండలం తో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు పులి భయంతో బిక్కు బిక్కు మంటూ కాలం వెల్లదిస్తున్నారు. వేటగాళ్లు చంపిన మూగ జీవాలను చంపుతున్నారని బూటకపు మాటలు చెపుతూ అటవీశాఖ అధికారులు అమాయక ప్రజలను పట్టుకొని చిత్రహింసలకు గురి చేస్తూ కేసులు బనయిస్తున్న సంఘటనలు గత కొద్ది కాలంలో చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. రైతులు 4నెలల పాటు అర్గాలం ఎండనక వాన అనక కష్టపడి రక్తం నీరు చేసుకొని తన కుటుంభం మొత్తం వ్యవసాయ%శీ% మీద ఆధారపడి జీవనం సాగించడం ఒకవైపు ఐతే పండించిన పంటను ఇంటికి చేర్చే సయంలో పులులు రైతులను నోట కరచుకుని పోతున్నాయి. నిన్న పట్టి చేనులో ఒక మహిళను నోట ఖర్చుకొని విగతజీవిగా మార్చి ఆ కుటుంబానికి తీరనిలోటు మిగిల్చిన సంఘట మర్చిపోకముందే ఈ రోజు దుబ్బగూడకు చెందిన రైతు రౌతు సురేష్ అనే రైతు తన చేనులో పత్తి తీస్తుండగా అతనిపైన పులి దాడి చేసింది.



అడవి పందిని చుక్కల దుప్పిని వేటగాళ్లు చంపారు అని జరిమానాలు విధింప జేస్తూ వారిని చీకటి గదిలో బంధించి చిత్ర హింసలకు గురి చేస్తూ అటవీ శాఖ అధికారులు ప్రజలను నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా కొత్తగా అడవిలో పులుల్ని వదిలి పరోక్షంగా ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. పుల అడవిలో ఉంటే పులుల భయానికి టేకు కర్ర, అటవీ భూములు రక్షణ ఉంటుందని అనుకోని మాత్రమే ఇలా పులల్ని అడవిలో వదిలారు అని ప్రజలు అంటున్నారు. అటవీ అధికారులు తమ డ్యూటీ కి వెళ్ళిన వెళ్ళకున్న అటవికి రక్షణగా పులులు ఉన్నాయి అవ్వే చూసుకుంటాయి అని ధీమాగా నిద్రపోతున్నారు. కాని నిజానికి అటవిని



అనుకోని వ్యవసాయ భూములు చాలా ఉన్నాయి రైతు చెనుకు వెళ్లకుండా ఉండలేని పరిస్థితి వెళితే పులి నుండి తప్పించుకోలేని పరిస్థితి అని భయాందోళన లో ఎన్ని రోజుల.పాటు ఇంట్లో ఉ ఒడడం అని ధైర్యము చేసి పోతే విగత పోతున్నారు. ప్రజలకు శుభకార్యాలకు పెండ్లిల్లకు కనీసం పచ్చని పోరక, పందిరి గుంజలు తేనివ్వకుండ కాపాల కాస్తున్నారు. మరి పులులు ఉ న్నాయి అని రైతులు అధికారులకు చెప్పిన కూడా పులు పులులకు కాపలాగా ఉండకుండా ఏం చేస్తున్నారు అని ప్రజలు రైతులు నిలదీస్తున్నారు. అటవీ శాఖ అధికారుల అలసత్వం తో అమాయక రైతుల విలువైన ప్రాణాలు గాలిలో కలిసాక ఎక్స్ గ్రేసియ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. కాని



మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆ లోటును ఎవరు తీరుస్తారు అంటూ పలువురు రైతులు అంటున్నారు. అటవీ శాఖ అధికారులు అడవిలో కాపాల ఉన్నట్లయితే ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడా పులుల దాడిలో మరణించిన సంఘటనలు ఎక్కడ కూడా చోటు చేసుకోలేదు అనేది అక్షరాల నిజం అని అంటున్నారు. ఇక నైనా సంబధిత అధికారులకు తక్షణమే స్పందించి చొరవ తీసుకొని పులులు అడవిలో లేకుండా చేసి విలువైన రైతుల ప్రాణాలు గాల్లో కలిసి పోకుండా కాపాడాలని కోరుతున్నారు.

## ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

రామకృష్ణాపూర్, నవంబర్ 30(ప్రజాజ్యోతి)

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినన్ని పురస్కరించుకొని రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో కేక్ కట్






చేసి,రెండో వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్లో అనారోగ్యులకు పండ్లు పంపిణీ చేసి, మధ్యాహ్నం గణపతి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, గోపు రాజ%శీ%, పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు, బుడిగ శ్రీను, కనకం వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ ఆర్రం విద్య సాగర్ రెడ్డి, పుల్లూరి సుధాకర్, ప్రేమ్ సాగర్, కొక్కుల సతీష్, పార్వతి విజయ, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు పుష్ప, దీప, సునీత, సృజన, కమల, శారద, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గడ్డం వివేక్ జన్మదిన వేడుకలు.

మందమర్రి , నవంబర్ 30 ( ప్రజాజ్యోతి ) :

మందమర్రి చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఉదయం యువజన కాంగ్రెస్ నాయకుల



ఆధ్వర్యంలో పంచముఖ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు బండి సదానందం, నోముల ఉపేందర్ గౌడ్ ల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సదానందం ఆధ్వర్యంలో జాతీయ రహదారి కేంద్రంగా పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సింగరేణి మనో వికాస్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పులి దాడిలో మరణించిన మోర్లే లక్ష్మి కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం

ప్రజా జ్యోతి న్యూస్: (కాఘజ్ నగర్ రూరల్)

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్లోని మండలంలోని ఈస్ గాం గ్రామంలో పులి దాడి ఘటనలో మరణించిన మోర్లే.లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం తరఫున మంత్రి కొండా సురేఖ రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. పత్తి సేకరణకు వెళ్లిన లక్ష్మి పులి దాడిలో మరణించడం తనను ఎంతో వేదనకు గురి చేసిందని పేర్కొన్నారు. శాఖాపరంగా



అటవీ శాఖ అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ ఈ దుర్ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. నష్టపరిహారంతో పాటు వారి కుటుంబ అవసరాల మేరకు తగిన విధంగా సహాయ, సహకారాలను అందిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఇవాళ సిర్పూర్ (టి) మండలంలోని దుబ్బ గూడెంలో సురేష్



అనే రైతుపై మరో దాడి ఘటన జరగడంతో మంత్రి సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొమురం భీం జిల్లా డీ.ఎఫ్.ఓ నీరజ్ రైతు పరిస్థితిపై ఆరా తీశారు. ప్రాథమిక చికిత్స అనంతరం రైతు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉ ందని, మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల జిల్లా హాస్పిటల్కు సురేష్ను తరలిస్తున్నట్లు డీఎఫ్ఓ మంత్రికి వివరించారు.

ప్రస్తుతం పులి కదలికలపై సమాచారాన్ని అడిగి తెలు సుకున్నారు. మహారాష్ట్ర వైపు పులి కదలికలను గుర్తించినట్టుగా డీఎఫ్ఓ మంత్రికి తెలిపారు. ఇప్ప టికే పలుచోట్ల పశువులపై కూడా పులి దాడి ఘటనలు నమోదైన నేపథ్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పీసీసీఎఫ్ను ఆదేశించారు.

వ్యవసాయ పనులకు వెళ్లేవారు, పశువులను మేతకు తీసుకొని పోయేవారు జాగ్రత్తగా ఉండాలనీ, అటవీ శాఖ సూచనలను పాటించాలని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.

## పోగొట్టుకున్న ఇద్దరు బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగింత

కాగజ్నగర్ టౌన్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి): మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరు బాదితులకు ఈరోజు కాగజ్నగర్ టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్, ఎస్ఐ సుధాకర్ లు మొబైల్ ఫోన్లను వారికి అప్పగించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్నగర్ పట్టణం బాలాజీనగర్ కు చెందిన



కొండపర్తి శ్రీనివాస్, తండ్రి: కిష్టయ్య, కాగజ్నగర్ మండలం బాలాజీ అనుకోడకు చెందిన తాల్లపల్లి జయవర్ధన్, తండ్రి: విజయ్ గౌడ్ గత కొన్ని రోజుల క్రితం కాగజ్నగర్ లో తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అట్టి మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని, మొబైల్స్ ను స్వాధీనపరచుకుని ఈరోజు బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా, లేదా దొంగలించబడినా వెంటనే దగ్గరిలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, అలాగే సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేస్తే త్వరగా పోగొట్టుకున్న మొబైల్స్ దొరికే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, బాధితులు ఉ న్నారు.

## చారిత్రాత్మక ప్రదేశాలను సుందరీకరించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

ర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్30 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్యామ్ ఘడ్ కోట, చారిత్రాత్మక ప్రదేశాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని పలు చారిత్రాత్మక ప్రదేశాలను దశలవారీగా ట్యాంక్ బండ్ ను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మురికినీరు చెరువులో కలవకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్ కు స్థలాన్ని గుర్తించాలని





ధర్మసాగర్ చెరువు (మినీ ట్యాంక్ బండ్) ను కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో కలిసి సందర్శించారు.

శ్యామ్ ఘడ్ కోట వద్ద చేపట్టనున్న ఫుట్ పాత్, రోడ్డు వెడల్పు, విద్యుత్ దీపాల ఏర్పాటు పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పురాతన కట్టడాల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. హైమాస్ లైట్లను ఏర్పాటు చేసి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలన్నారు.

అనంతరం పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని ధర్మసాగర్ చెరువు మినీ ట్యాంక్ బండ్ ను కలెక్టర్ పరిశీలించారు. మినీ ఆదేశించారు. ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ హరిభువన్, నిర్మల్ అర్బన్ తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సేవలు మారువలేనివి— .ఎం జి.దేవేందర్

మంద మర్రి , నవంబర్ 30 ( ప్రజాజ్యోతి ) :

మంద మర్రి ఏరియలోని కేకే 2 ఎల్లందు క్లబ్ వేదికగా శనివారం ఏరియా జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిఎం కార్యాలయంలోని అధికారులు సాంబశివా రెడ్డి,



దామోదర్ ల పదవి విరమణ నేపథ్యంలో ఏరియా ఉన్నత అధికారులు జ్ఞాపికను అందజేసి, శాల్వలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు. పదవి విరమణ అనంతరం అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సంతోషంగా వారి జీవనం కొనసాగాలని కోరారు. పదవి విరమణ చేస్తున్న అధికారులు సమస్తకు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి జి ఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జిఎం కార్యాలయ సీనియర్ అధికారులు, హెచ్.ఓ.డీ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షర పాఠశాల లో విద్యార్థులకు ఎన్నికల విధానంపై అవగాహన

ముధోల్ ,నవంబర్ 30 (ప్రజాజ్యోతి)

ముధోల్ మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు శనివారం నమూనా ఎలక్షన్ మాక్ పోలింగ్,నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ సుభాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లోని ఐదు నుంచి ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ఎన్నికల్లో పోటీదారులుగా, ఓటర్లుగా, ఎన్నికల సిబ్బందిగా, పోలీసులుగా విధులు నిర్వహించి ఆలరించారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ఈవీఎంపై, ఓటింగ్ విధానం, కౌంటింగ్, బ్యాలెట్ బాక్స్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. మొత్తం ప్రక్రియ నిజమైన ఎన్నికలలాగే నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలో 14 మంది నామినేషన్ వేయగా ఆరుగురి నామినేషన్లను తిరస్కరించగా ముగ్గురు విత్ డ్రా చేసుకున్నారు. ఐదుగురు విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించగా ఏడవ తరగతికి చెందిన సాయి తేజ 97 ఓట్లను సాధించి విజయం సాధించాడు. అలాగే ఏడవ తరగతికి చెందిన మనిషా అనే విద్యార్థిని 87 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. మొత్తానికి ఎలక్షన్ హోరాహోరీగా సాగడంతో విద్యార్థులు పాఠశాల ఆవరణాన్ని నిజమైన పోలింగ్ కేంద్రంలా తలపించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రచార కార్యక్రమంలో విద్యార్థులే పోలీసులు గా మారి విధి నిర్వహణలో పాల్గొనడం, పోలింగ్ బూత్ లో పోలీస్ ఆఫీసర్లుగా విద్యార్థులు పాల్గొనడంతో పాఠశాలలోని ఉ పాధ్యాయులు, పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్,అకాడమిక్ ఇంచార్జ్ స్వప్నగంధ శర్మ, ఇంచార్జ్ మధు షిండే, ఉపాధ్యాయులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి జిల్లా వ్యాప్తంగా నెల రోజులు 30(ఎ) యాక్ట్ అమలు

ర ల్ టౌన్ నవంబర్,30(ప్రజాజ్యోతి)

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (డిసెంబర్ 1వ తేదీ నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్–1861 అమలులో ఉ ంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది



నిర్మల్ జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.


## ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్30 ,( ప్రజాజ్యోతి ).

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ వసతి గృహ ప్రిన్సిపాల్ లు, అధికారులు, సిబ్బందితో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. మండలాల వారిగా వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న భోజన, వసతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన కూరగాయలు, సరుకులు మాత్రమే వంటకు వినియోగించాలన్నారు. కూరగాయల సరఫరాదారులు వసతిగృహాలకు నాణ్యమైన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లు, అరటి పండ్లు, పాలు ఇతర సరుకులను సరఫరా చేయాలన్నారు. సరఫరాదారులు అందించిన వస్తువుల నాణ్యతను ప్రిన్సిపాల్ ల్లు పరిశీలించాలని, వస్తువుల నాణ్యత సరిగా లేనట్లయితే వాటిని తిరిగి వెనక్కి పంపించాలని సూచించారు. కుళ్ళిన, నిల్వ ఉ ంచిన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వంటకు ఉ పయోగించరాదన్నారు. కూరగాయలను నేరుగా నేలమీద ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, వంటకు ముందు కూరగాయలను




ఉప్పు నీటితో కడగాలని సూచించారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాలును ప్రతి రోజు శుభ్రపరచుకోవాలన్నారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వంటకు ముందు చేతులు, కాళ్లను పరిశు భ్రంగా కడుక్కోవాలన్నారు. వంట చేసే సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్, మాస్క్, ఆప్రాన్ ధరించాలని, వంట పాత్రలను డిష్ వాషర్లతో శుభ్రపరచాలన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని మాత్రమే అందించాలన్నారు. బియ్యం, పప్పు దినుసులను ఎప్పటికప్పుడు శు భ్రపరచాలన్నారు. వంట సరుకులు వసతి గృహానికి రాగానే వస్తువుల గడువు తేదీని రిజిస్టర్లలో నమోదు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు తీరిన వస్తువులను వంటకు ఉపయోగించరాదని తెలిపారు. మరుగుదొడ్లను, వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను పర్యవేక్షిస్తూ, విద్యార్థులు, ఉ పాధ్యాయులతో మెస్ కమిటీలు నిర్వహించాలన్నారు. షిఫ్టుల వారిగా ఉ పాధ్యాయులు వసతి గృహాల్లో బస చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, డిటిడిఓ అంబాజీ, ప్రిన్సిపాల్ ల్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన కలెక్టర్

నాగర్ కర్నూల్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గత మూడు రోజులుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు పండుగ వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించిన ప్రసంగించిన సదరు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ రైతు వేదికలో





గ్రామానికి చెందిన పలువురు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంత్రులు అధికారుల ప్రసంగాన్ని రైతు వేదికలో రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక సదుపాయాలను కల్పించడంతోపాటు రైతు రుణమాఫీ, పంట నష్టపరిహారాలు, సన్న రకం వడ్లకు ప్రతి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందజేయడంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో జిల్లాలోని రైతంగానికి ఎంతో లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది రైతులు అధిక సంఖ్యలో నేరుగా రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుండి 250 బస్సుల్లో బయలుదేరి వెళ్లి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొని, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి విధానాలు, వివిధ పంటల ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గత మూడు రోజులుగా జిల్లా నుండి అనేక మంది రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను, సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.నేటి రైతు పండుగ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని రైతువేదికల్లో ఏర్పాటు చేసి రైతులతో కలిసి ఆయా మండలాల అధికారులు వ్యవసాయ అధికారులు పాల్గొని వీక్షించినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 88 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

### రెండు నెలలది కలిపి పంపిణీ చేస్తున్న అధికారులు
### సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ వెల్లడి

అమరావతి,నవంబర్ 30 : ఏపీ రాష్ట్రవ్యాప్తంగా 88 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి అయ్యిందని సెర్ప్ రాష్ట్ర సీఈవో వీర పాండియన్ చెప్పారు. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 93 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత నెల పింఛను తీసుకోలేకపోయిన వారికి ఇవాళ రెండు నెలలది కలిపి చెల్లిస్తున్నామని అన్నారు. ఇలా గత నెల పించను తీసుకోలేకపోయిన వారు రాష్ట్రవ్యాప్తంగా 21,400 మంది ఉన్నారని తెలిపారు. భర్తను కోల్పోయిన వితంతువులకు వెంటనే పింఛను మంజూరు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.భర్త చనిపోయిన వారికి మరుసటి నెల నుంచే వితంతు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. ఇతర జిల్లాల్లో పింఛన్ పంపిణీ నెట్ వర్క్ కారణంగా నిదానంగా జరుగుతోందని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం అయినందున శనివారం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సెర్ప్ సీఈవో వీర పాండియన్ వెల్లడించారు. అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# మంత్రి నారాలోకేశ్‌ను కలిసిన మంచు విష్ణు

హైదరాబాద్, నవంబర్ 30 : సినిమా ఇండస్ట్రీతో పాటు పలు విషయాలపై మాట్లాడుకున్నారు. అనంతరం నారా లోకేశ్ తో భేటీకి సంబంధించిన విషయాలను ట్విట్టర్ ద్వారా పంచుకున్నాడు మంచు విష్ణు. 'మై బ్రదర్, ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిశాను. ఎన్నో విషయాలపై చర్చించుకున్నాం. ఆయన పాజిటివ్ ఎనర్జీ నిజంగా అద్భుతం. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాను. హర హర మహాదేవ' అని ట్విట్టర్ లో రాసుకొచ్చాడు మంచు విష్ణు. అయితే నారా లోకేశ్ తో ఎందుకు భేట అయ్యాడో మాత్రం



క్లారిటీగా చెప్పలేదు మంచు వారబ్బాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్శిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ శివుడిగా కనిపించనున్నాడు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా తదితర స్టార్ నటీనటులు వివిధ పాత్రల్లో మెరవనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.

# ఉమామహేశ్వర క్షేత్రానికి భారీ విరాళం అందజేత

ం ఉమామహేశ్వర క్షేత్రం అభివృద్ధి పనుల్లో భాగస్వాములు అవుతాం
ం రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

నాగర్ కర్నూల్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమా మహేశ్వర క్షేత్రానికి శనివారం అచ్చంపేట తాలూకా రెడ్డి సేవ సమితి సంఘం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉమామహేశ్వర చైర్మన్ వీరం మాధవరెడ్డికి ఉ మామహేశ్వర క్షేత్ర అభివృద్ధి కొరకై 25 లక్షల రూపాయల చెక్కును చైర్మన్ మాధవరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర క్షేత్రానికి అభివృద్ధి కొరకు 25 లక్షల రూపాయల భారీ విరాళం అందజేయడం ఎంతో అభినందనీయమని రెడ్డి సేవా సమితి కమిటీ సభ్యులందరికీ ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . భక్తులు నిత్య అన్నదానం కొరకు విరాళాలు అందజేస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని నిత్య అన్నదానానికి తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని ఆలయ ఈవో శ్రీనివాసరావు చైర్మన్ మాధవరెడ్డి విజ్ఞప్తి చేశారు . అదేవిధంగా రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమామహేశ్వర క్షేత్ర ఆలయ అభివృద్ధిలో రెడ్డి సేవా సంఘం ద్వారా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు . అదేవిధంగా ఉమామహేశ్వర క్షేత్రంలో ఎంతో అభివృద్ధి చెందిందని భక్తుల సేవార్త అన్ని మౌలిక వసతులు ఉన్నాయని కమిటీ సభ్యులు కొనియాడారు .అంతకుముందు రెడ్డి సేవా సంఘం కమిటీ చైర్మన్ కమిటీ



సభ్యులకుఉమామహేశ్వర క్షేత్రం అర్చకుల సమక్షంలో ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు గావించారు. విరాళం అందజేసిన కార్యక్రమంలో జైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి సంఘం ప్రతినిధులు తదితరులు ఉన్నారు

# రైతు పండగ రైతు అవగాహన సదస్సుకు పెద్ద ఎత్తున తరలిన రైతులు

గద్వాల నవంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
:రైతు పండగ,రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు వెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్



బి.యం.సంతోష్ తెలిపారు. శనివారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగకు జోగులాంబ గద్వాల జిల్లా నుండి 100 ప్రత్యేక బస్సుల్లో 5000 మంది రైతులు అందరినీ మహబూబ్ నగర్ కి తీసుకో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణ సమయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజనం,త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రతీ బస్సుకు ఒక లైజన్ అధికారి,నోడల్ అధికారురి,ఒక కానిస్టేబుల్‌ను నియమించడం జరిగిందని తెలిపారు.అన్ని బస్సులు కార్యక్రమానికి సకాలంలో చేరుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,మండల స్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎం లు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో గురుకుల పాఠశాలలుసందర్శించడానికి అనుమతుల నిరాకరించడం సిగ్గుచేటు

### బిఆర్ఎస్వి నాయకులు దారమోని గణేష్

కల్వకుర్తి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి)
ప్రజా పాలనలో గురుకుల పాఠశాలలు సందర్శించడానికి అనుమతులు నిరాకరించడం బిఆర్ఎస్వి నాయకులు దారముని గణేష్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ పిలుపుమేరకు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ ఆదేశాల మేరకు శనివారం నాడు కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను సందర్శించడం కోసం వెళ్లిన బిఆర్ఎస్వి నాయకులను గేటు వద్దే ఆపి లోపలికి అనుమతి లేదంటూ పాఠశాలప్రధానోపాధ్యాయురాలు మరియు సిబ్బంది గేటుకు తాళం వేసి పై అధికారుల ఆదేశాలు ఉండాలని, సెక్రెటరీ అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించేది లేదంటూ వాద్వాదానికి దిగడంతో బిఆర్ఎస్వి నాయకులు దారమోని గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న గురుకుల పాఠశాలలో సరైన వసతులు కల్పించలేకపోవడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం చెందిందని. అదేవిధంగా వరుస గురుకుల పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవడం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని రేవంత్ సర్కారుపై కల్వకుర్తి బిఆర్ఎస్వి నాయకులు మడ్డి పడ్డారు.ఇందిరమ్మ రాజ్యంలో అంటూనే విద్యార్థి నాయకులను కనీసం విద్యారంగ సమస్యలను మరియు విద్యార్థులని కలుసుకోవడానికి కూడా అనుమతించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గురుకులాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకునే కనీస హక్కు గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాలకు లేదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ బిఆర్ఎస్వి అధ్యక్షుడు సిద్ధమోని నరేష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్వతాలు గౌడ్, కృష్ణ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రావు పదవీ విరమణ సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని వేలమ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..జిల్లా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ అధికారిగా శ్రీధర్ రావు తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని, అధికారులు, డిఈలు,ఎఈలు సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించేలా పర్యవేక్షించారన్నారు.జిల్లాలో ప్రభుత్వం విధించిన విధి విధానాల ప్రకారం మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో ఇంటింటికి సరఫరా చేసే తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు, పరిష్కరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలందించరని కలెక్టర్ తెలిపారు.ఎప్పుడు పిలిచిన వెంటనే స్పందిస్తూ జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ఇంటికి పంపిణీ చేసే త్రాగునీటి సరఫరాలో తలెత్తి సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారని,ఈఈ శ్రీధర్ రావు సేవలను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశంసించారు. అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో 34 సంవత్సరాల నుండి అంకితభావంతో వివిధ హెూదాలలో పనిచేశారని, ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ



ఆరోగ్యంగా ఉండాలని ఆయనఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ సీత రామారావు, జిల్లా అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ జీవి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లు ఈఈ శ్రీధర్ రావును ఘనంగా సన్మానించారు.వివిధ శాఖల అధికారులు, మిషన్ భగీర డిఈలు, ఎఈలు,సిబ్బంది, ఆయన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు

- పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే
- 5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం
- 3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం
- ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా
- రాయలసీమను రతనాల సీమగా మార్చుతా
- రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'
- హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టం
- రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు కేటాయించాం
- గంజాయి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు ఉంటాయి
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం
- ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు
- నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు వెల్లడి

నేమకల్లు,నవంబర్ 30 :
అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ. 18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల



ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారాలన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తియుక్తులు మన పిల్లలకున్నాయని, పిల్లలను చదివించాలి, వారిలో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీకి పిల్లల నియంత్రణ చట్టం తీసేశామని తెలిపారు. చదువుకున్న యువతే మన రాష్ట్రానికి పెద్ద ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మత్తుపదార్థాల నిర్మూలనకు ఈగల్ పేరుతో దేగకన్ను ఉంచామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉ ంటాయని రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తామని సీఎం అన్నారు. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారని అలాంటి అక్రమ వ్యాపారులపై కఠినచర్యలు ఉంటాయని అన్నారు.ప్రతి గ్రామంలో సోలార్ ప్యానళ్లు పెరగాలని ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏ గ్రామం చూసినా పరిశుభ్రంగా కనిపించాలని చెత్తాచెదారంతో కనిపించకూడదని అన్నారు. రాయదుర్గంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, కణేకల్, బొమ్మనహాళ్‌లో ఇసుక మేటలు పెరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎక్కువమందికి ఉపాధి ఇచ్చే పరిశ్రమలకు ఎక్కువ రాయితీ ఇస్తామని తెలిపారు. ఐదు నెలల్లోనే రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అవి వస్తే వస్తే 4 లక్షల మందికి ఉపాధి వస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు.ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇంటికివచ్చి ఇచ్చారా లంచం అడిగారా అని ప్రజలను అడుగుతామని అన్నారు. అభిప్రాయాలు చెప్పేటప్పుడు ప్రజలు వాస్తవాలే చెప్పాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిత్యం పనిచేస్తామని తెలిపారు. బిందు, తుంపర సేద్యానికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తామని సీఎం తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

అమరావతి,నవంబర్ 30 : ఏపీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, లారీ డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద రహదారిపై కారు అదుపు తప్పి అవతలి రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తాపడగా అదే సమయంలో అటుగా వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వద్దే అభినవ్, మణిమాల, ద్రవిడ కౌశిక్, వాహన డ్రైవర్ జయేశ్‌లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# బిఆర్ఎస్వి సోషల్ మీడియా నాయకుల ముందస్తు అరెస్ట్

జడ్చర్ల నవంబర్ 30 (ప్రజా జ్యోతి)
మహబూబ్ నగర్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న రైతు విజయోత్సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న నేపద్యంలో జడ్చర్ల మీదుగా రోడ్డు మార్గాన పలువురు మంత్రులు వెళ్లనున్న నేపథ్యంలో జడ్చర్ల



పట్టణంలో బిఆర్ఎస్వి, సోషల్ మీడియా నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. జిల్లాలో గురుకుల పాఠశాలల్లో భోజనం వికటించి పలువు విద్యార్థులు అవస్థకు గురవడంతో పాటు పలు విద్యా స్థలపై నిలదీసేందుకు వారిని



అడ్డుకునే అవకాశం ఉందని వారిని ముందస్తు చేసినట్లు పోలీసులు తెలిపారు సందర్భంగా అభ్యర్థి నాయకులు మాట్లాడుతూ . విద్యార్థి నాయకులను సోషల్ మీడియా నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి మా ఉద్యమాన్ని అడ్డుకోలేరని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రికి సొంత జిల్లాలోనే విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థకు గురవడం సిగ్గుచేటని విద్యార్థుల పెండింగ్ బిల్లులను విద్యాలయాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉ ద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్వి నాయకులు మహమూద్ తదితరులు ఉన్నారు.

# 6 గ్యారంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పార్టీ

* అర కొర అమలు చేసినందుకా విజయోత్సవాలు
* బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



**వర్ధన్నపేట నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం జరుపుతున్న కార్యక్రమాలకు దీటుగా భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారెంటీలకు పేరుతో ప్రజలను నిండా ముంచిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. వారు ప్రారంభించిన పథకాల్లో ఇప్పటివరకు ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదని గ్యాస్ సబ్సిడీ పేరుతో మహిళలను మోసం చేశారని ఏ ఒక్క మహిళకు గ్యాస్ సబ్సిడీ డబ్బులు వారి అకౌంట్లో మళ్లీ జమ కావడం లేదని ఈ అంశంపై గ్యాస్ డీలర్లను కూడా సంప్రదించిన వారు కూడా మాకు ఎటువంటి సంబంధం లేదు ప్రభుత్వాన్ని సంప్రదించమని చెప్తా ఉన్నారు. అలాగే గృహ లక్ష్మీ పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పున్న ప్రభుత్వం మొదట రెండు మూడు నెలలు జీరో బిల్లులు అందించి తరువాత బిల్లులు అందిస్తున్నారు. ఇలా ప్రభుత్వం అన్ని పథకాల్లో ప్రజల్ని మోసం చేసుకుంటూ పోతుంది తప్ప ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయని విధానం వల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించడంతో రేపటి నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. రుణమాఫీ పేరుతో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం కొంతమందికి రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందని మరియు వానకాలం పంట రైతు భరోసా అందించకుండా రైతులను మోసం చేసిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. మహిళలకు 2500 పెన్షన్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఆ పథకం అమలు పరచకుండా మహిళలను కూడా మోసం చేసిందని ఆసరా పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు పరచకుండా రాష్ట్ర ప్రజలందరికీ మోసం చేసిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఎన్నో హామీలను గుప్పించి ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మహేందర్ రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నిరందిస్తామని చె ప్పిన ఎమ్మెల్యే ఇప్పటివరకు అటువంటి కార్యక్రమం చేపట్టలేదని మరియు ఆకేరు వాగుపై చెక్ డాం పునరుద్ధరణ శాశ్వతంగా చేపట్టకుండా తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని అదేవిధంగా వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు ఆక్రమణకు గురి అవుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిద్ర మత్తులో ఉన్నారని అందువల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు.

## ఉద్యమకారుడు శ్యామ్ రావు దశదినకర్మలో పాల్గొన్నబి.అర్.ఏస్. నాయకులు.



**రాయపర్తి, నవంబర్ 30, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలినేని శ్యాం సుందర్ రావు ఇటీవల గుండె పోటుతో మరణించగా,శని వారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,స్థానిక మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, చందు రామ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అధికారం ఏ న్యాయస్థానానికి లేదు

*నేటి మాలల సింహగర్జనను విజయవంతం చేయండి
*మాల మహానాడు జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య

**బచ్చన్నపేట నవంబర్ 30(ప్రజాజ్యోతి):** ప్రపంచానికే అన్ని రంగాలలో దిక్సూచి అయినటువంటి భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అధికారం ఏ న్యాయ వ్యవస్థకు లేదని మాల మహానాడు జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య అన్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో నేడు హైదరాబాదులో జరగబోయే మాలల సింహ గర్జన గోడ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభాలో 30 లక్షలు ఉన్న మాల మాల ఉప కులాలపై జరుగుతున్న విష ప్రచారంపై నిజం తెలపడానికే ఈ సింహగర్జన ఉద్దేశం అన్నారు. రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని మేధావులు. విద్యార్థి సంఘాలు. రాజకీయ పార్టీలు. ప్రజా సంఘాలు. ప్రజా ప్రతినిధులు మాలలకు అండగా ఉండాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు బచ్చన్నపేట మండల కన్వీనర్ తమ్మడి మహేందర్. నర్సింగ శివకుమార్. మల్యాల సురేష్. తమ్మడి ఆంజనేయులు. బొడ్డు కరుణాకర్. బొడ్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## టీజీఎంఎస్ వీటీఏ జిల్లా అధ్యక్షునిగా మిర్యాల నాగేశ్వర రావు




**మరిపెడ,నవంబర్30(ప్రజాజ్యోతి)** తెలంగాణ మోడల్ స్కూల్ ఒకేషనల్ ట్రైనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా మరిపెడ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు మిర్యాల నాగేశ్వర రావు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాత ను వెలికి తీసి సుశిక్షితులనుచేయటంజరుగుతుందన్నారు.తన ఎంపిక కు సహకరించిన జిల్లా అధ్యక్షులు ఇంజం శివ తో పాటు జిల్లా లోని మోడల్ స్కూల్ ఒకేషనల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిష్టాత్మక అమెరికా హనర్ అవార్డ్ అందుకున్న ఫక్రుద్దీన్

**మరిపెడ,నవంబర్30(ప్రజాజ్యోతి)** ప్రతిష్టాత్మక అమెరికా హనర్ అవార్డ్ ను మరిపెడ ఆర్ట్ ఫోటోగ్రాఫర్ షేక్ ఫక్రుద్దీన్ అందుకున్నారు. శనివారంవరల్డ్ ఫోటోగ్రఫీ డే 2024 సందర్భంగా ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికావారుప్రకటించిన అవార్డ్ ని132వ ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జునయూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మెన్ ప్రొఫెసర్ కె.రామమోహన రావు అందజేశారు. ప్రపంచ వ్యాప్తంగా 28 మందికి అలాగే మన భారతదేశం లో 11 మంది ఫోటోగ్రాఫర్లకు అవార్డుల ను ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా(ఐసిఎస్) ప్రకటించింది.ఈ కార్యక్రమాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంజర్నలిజం & మాస్ కమ్యూనికేషన్ విభాగం వారు నిర్వహించారు.ప్రతిష్టాత్మక అవార్డ్ అందుకోవడం తో ఫోటోగ్రఫీ మిత్రులు,బంధువులు ఫక్రుద్దీన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిలుగా ప్రొఫెసర్ కె.రామమోహనరావు,చైర్మన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రొపెసర్ కె.గంగాధరరావు,వైస్-ఛాన్సలర్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొ. కె.రత్న శీలా మణి,రెక్టార్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ జి. సింహాచలం,రిజిస్ట్రార్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీప్రొ.ఎం. సురేష్ కుమార్,ప్రిన్సిపాల్, ఏఎన్ యూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్,కామర్స్&లా డా.జె.మధు బాబు,హెడ్,జర్నలిజం మరియు మాస్ కమ్యూ నికేషన్ విభాగంజర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ మరియు ఫోటోగ్రఫీ అధ్యాపకులు రెండు రాష్టలకు చెందిన ఆర్ట్ ఫోటోగ్రాఫర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి




*బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ
*ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం
*ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల కార్యదర్శి దండుగుల మురళి కృష్ణ

**బచ్చన్నపేట నవంబర్ 30(ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ అంశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రభుత్వ పాఠశాలల బంద్ పిలుపులో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాల ఉన్నత పాఠశాలలు బంద్ నిర్వహించి అనంతరం బచ్చన్నపేట మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఆర్థిక స్తోమత లేని పేదలు ఎందరో తమ కన్న బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తుంటే ప్రభుత్వమైతే, విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు బాల బాలికలకు కార్పొరేట్ స్థాయి విద్యనూ అందిస్తున్నామని చెబుతున్నారు!తప్ప క్షేత్ర స్థాయి లో ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ లాంటి గురుకుల లు వసతి గృహాలు ప్రభుత్వ పాఠశాలను జిల్లా అధికారులు పర్యవేక్షణ లేదని! మాటలు చెప్తున్నా ప్రభుత్వం ఆచరణలో మాత్రం ప్రాణాలు పోయినా పట్టించు కోవడం లేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులలు , వసతి గృహలలో హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం, ఆహారం కల్తీ జరగడం, ఫుడ్ పాయిజన్తో విద్యార్థుల అస్వస్థత, హాస్టల్లోకి వన్యప్రాణులు రావడం లాంటి ఘటనలతో ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలు పోతున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేదని ప్రభుత్వం పై వారు మండిపడ్డారు. ఇ లాంటి పరిస్థితి లో విద్యార్థుల భయాందోళనలకు గురవుతున్నారు అన్నారు ఇలా నేడు హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించకపోతే హాస్టల్ అంటే విద్యార్థులకు, తల్లి దండ్రులు భయం తో ధడేల్ అనే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థల లో చదివే విద్యార్థులకు న్యాణ్యమై భోజనం ఏర్పాటు చేయాలనీ నిర్లక్ష్యం చేస్తున్న ఆఫీసర్స్,వర్డెన్స్ పై చెర్యలు తీసుకునే వరకు పెద్ద ఎత్తున్న ఉద్యమలు చేస్తాంఅన్నారు. ఈ కార్యక్రమం మండల కమిటీ సభ్యులు సాగర్, అఖిల్, నిఖిల్, ముఖేష్, యుగంధర్, సూర్య తదితరులు పాల్గొన్నారు

## లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు



**రాయపర్తి ,నవంబర్ 30 ,ప్రజా జ్యోతి.:** రాయపర్తి మండల కేంద్రము లోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఫాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రవి చందర్ ,ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నిగూఢంగా దాగి ఉన్న కళలను వెలికి తీసి సమాజానికి దశ దిశ చూపే విధంగా తయారు చేయడమే లక్ష్యంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రుల అనుమతితో ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో ప్రజలను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అలరించారాని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో విచిత్ర వేషధారణలో పాల్గొన్న విద్యార్థులు దేవాన్ష్ రైతు వేషధారణలో, రియాన్ష్ ఆర్మీ పోలీసుగా, ఆల్ ప్రియ కేరళ కుట్టిగా, రశ్మిత కలెక్టర్గా, నక్షత్ర డాక్టర్ గా, రింశా తబ్సుం దేవకన్యగా, జేబా పోలీసుగా, ఆయేషా ముస్కాన్ దుల్హన్ గా, రక్షిత్ శ్రీకృష్ణుడిగా, వివిధ వేషధాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కరస్పాండెంట్ రవిచందర్, ప్రధానోపాధ్యాయిని ఉమారాణి, సబిత, భాగ్యలక్ష్మి, షమీన, స్వర్ణలత ,అనురాధ, అన్నపూర్ణ, స్రవంతి ,పూజ, జ్యోతి ,జరీనా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ,రైతు పొదుపు సంఘాలను బలోపేతం చేయాలి



- ప్రగతి సేవా సమితి వ్యస్థాపకులుగద్దల జాన్

**మరిపెడ,నవంబర్30(ప్రజాజ్యోతి)** మహిళ,రైతు పొదుపు సంఘాలను బలోపేతం చేయాలని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని ప్రగతి సేవాసమితి మండల కార్యాలయంలో మహిళ,రైతు పొదుపు సంఘాల ఏర్పాటు పై మండల కో ఆర్డినేటర్ లతో సమీక్షాసమావేశంనిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దల జాన్ పాల్గొనిమాట్లాడుతూమహిళలు,రైతులు పొదుపులతోపాటు పిల్లల చదువుల పైన దృష్టి సాధించే విధంగాకో-ఆర్డినేటర్ లు అవగహన కల్పించాలని సూచించారు.వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు పొదుపు చేసుకోవాలని,మనిషి మనుగడ కోసం ఆర్థిక అక్షరాస్యత సాధ్యమవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మడల కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, నెల్లికుదురు మండల కో-ఆర్డినేటర్ చేడుపాక వెంకన్న,చిన్నగూడూరు మండల కో-ఆర్డినేటర్ ఆలేటి వంశీ,అబ్బాయిపాలెం కో-ఆర్డినేటర్ జినక సువార్త,మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య,మహబూబాబాద్ మండల కో ఆర్డినేటర్ పసునూరి యాకన్న,తొర్రూరు మండల కో-ఆర్డినేటర్ ఇండ్ల వెంకటేశ్వర్లు,కేసముద్రం మండల కో- ఆర్డినేటర్ వల్లందాస్ రవి,ఇనుగుర్తి మండల కో-ఆర్డినేటర్ కమటం హైమవతి,కో-ఆర్డినేటర్ లు భాషిపంగు వీరబాబు,పత్తిపాక రమేష్,దాట్ల వీరన్న సోమారపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## యువ విద్యార్థుల్లో వ్యవస్థాపక ప్రోత్సాహమే బీవీఆర్ సైంట్ లక్ష్యం

- బివిఆర్ సైంట్ సీఈవో డా. సుధాకర్ పాటుకుచ్చి




**హనుమకొండ, నవంబర్ 30(ప్రజాజ్యోతి):** యువ విద్యార్థుల్లో వ్యవస్థాపక ప్రోత్సాహాన్ని నింపాలన్నదే బి.వి.ఆర్ సైంట్ లక్ష్యమని సంస్థ సీఈవో డాక్టర్ సుధాకర్ తెలిపారు. వ్యవస్థాపన వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించేందుకు వరంగల్ నగరంలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం హనుమకొండ జిల్లా మడికొండలోని ఐటి పార్కులో గల సైయేంట్ కార్యాలయంలో డాక్టర్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రి షిప్(బివిఆర్ సైంట్) సహకారంతో విద్యార్థుల మాస్టర్ క్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. 25 పైగా ఇంజనీరింగ్ కళాశాల నుంచి సుమారు 120 మంది విద్యార్థులు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సృజనాత్మకతతో సమస్యలు పరిష్కరించడానికి అవకాశాలను సృష్టించడానికి ఇంజనీరింగ్ ఒక ప్రక్రియ లాంటిదని అన్నారు. ఇది సాంకేతిక నైపుణ్యాలకు సంబంధించింది కాదని సమస్యల పరిష్కారానికి సరికొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే ఒక పదు నైన ఆలోచనకు దారి వేసేదని అన్నారు. ఈ తరం ఇంజనీర్లను సాంకేతికత, వ్యాపార మరియు సమాజంలో అగ్రగామిగా తయారు చేయవచ్చనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే బి.వి.ఆర్ సైంట్ ఫౌండేషన్ ద్వారా పలు దాతృత్వ సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి సహాయపడుతున్నట్లు తెలిపారు. ఈ ఫౌండేషన్ చొరవతో గ్రామీణ మరియు పట్టణ నిరుద్యోగ మహిళలకు సాధికారత కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బివిఆర్ సైంట్ సంస్థ ప్రతినిధులు, సెయేంట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం



**రఘునాథపల్లి, నవంబర్ 30 ( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో వెల్ది,జఫర్ గూడెం, మంగళ్ బండ తండా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు రామచంద్రయ్య తెలుగుదేశం పార్టీ చేసిన కీర్తి ప్రతిష్టలు చెప్పుతూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు భవిష్యత్తు కోసం తలపెట్టిన కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 100 రూపాయలు తీసుకుంటే ఐదు లక్షల బీమా అనుకోకుండా ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోతే మట్టి ఖర్చుకు పదివేల రూపాయలు ప్రతి కార్యకర్తకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందనివివరిస్తూ పార్టీ పూర్వ కార్యక్రమాలు వివరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం, మహమ్మద్ జహంగీర, ఉమ్మగొని నరసయ్య మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగర్ నర్సింగరావు పార్టీ సభ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి గ్రామ నాయకులు నిర్మల, సత్తయ్య,శ్రీనివాస్ నరసయ్య లక్ష్మయ్య, రవి,వినయ్,బద్రి, వెంకటయ్య నాయక్ తెలుగుదేశం పార్టీ అభిమానులు మరియు కియసిల సభ్యులు తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

## ఊహా లోకంలో ఎర్రబెల్లి..మళ్లీ కేసీఆర్ సీఎం అంటూ పగటి కలలు

*చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్



**మొగుళ్లపల్లి నవంబర్ 30ప్రజాజ్యోతి:** త్వరలోనే జమిలి ఎన్ని కలు వస్తాయని కేసీఆర్ మళ్లీ రాష్ట్రానికి సీఎం కాబోతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉహాలోకంలో విహారిస్తూ..పగటి కలలు కంటున్నారని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు బండి సుదర్శన్ గౌడ్ ఎద్దేవా చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశ స్వినిరెడ్డి చేతిలో ఓడిపోయి ఎర్రబెల్లి దయాకర్ రావు మతిస్థి మితం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజ లు కేసీఆర్ ను ఎప్పుడో మర్చిపోయారని, అది ముందే గ్రహిం చి కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారని, ఈ విషయం ఇంకా ఎర్రబెల్లి దయాకర్ రావుకు అర్థం కావడం లేదన్నారు. గత ఎన్నికల్లో ఓడి చావుదెబ్బ తిన్న ఎర్రబెల్లి దయాకర్ రావు మళ్ళీ ఎన్నికలంటూ తహతహలాడుతున్నారని, జమిలి ఎన్నిక లు వచ్చేది లేదు..మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యేది లేదని సుద ర్శన్ గౌడ్ స్పష్టం చేశారు.

## గౌడ్ లారా..గోపా 43వ కార్తీక వనభోజనాలకు రారండి

-గోపా ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుడు వేముల మహేందర్ గౌడ్

**మొగుళ్లపల్లి నవంబర్ 30 ప్రజాజ్యోతి:** గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ గోపా 43వ కార్తిక వన భోజనాలు గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జీఎస్ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి రఘునాథ్ గౌడ్ ల నేతృత్వంలో డిసెంబర్ 1న నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి గౌడ సోదరులంతా కుటుంబ సమేతంగా రాష్ట్ర నలు మూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా గోపా ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కనీవిని ఎరుగని రీతిలో ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌడ ప్రజా ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ మంత్రులు టి దేవేందర్ గౌడ్, జి రాజేశం గౌడ్, వి శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసన మండలి శాసనసభాపతి కె స్వామి గౌడ్, మాజీ ఎంపీలు మధు యాష్కి గౌడ్, బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్సీలు నాగపూరి రాజలింగం గౌడ్, గంగాధర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బిక్షమయ్య గౌడ్, నందీశ్వర్ గౌడ్ లు అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలలో, ఉద్యోగ వృత్తిలో, వ్యాపార రంగంలో రాణిస్తున్న గౌడ సోదరులంతా హాజరవుతారన్నారు.

## కుష్టు రోగులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే..

నాంపల్లి, నవంబర్,30(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కుష్టు రోగుల ను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు మండల వైద్యధికారి డాక్టర్ ఇశ్రత్, డాక్టర్ తరుణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సర్వే



డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 15 వరకు 14రోజుల పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఏక నాథం, అంజలి, ఎమ్మెల్ హెచ్ పి ఎస్ డాక్టర్ దువ్వ నవీన్, కళ్యాణి, సంతోష, తస్లీమా, ప్రణయ్, ప్రశాంతి, ఏఎన్ఎంఎస్ లక్ష్మి, పార్వతి, పుష్ప, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, శ్రీధర్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతుల పక్షపాతి

### రైతును రాజుగా చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, ప్రజాజ్యోతి ప్రతినిధి:
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని,రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా తెలంగాణ రైతాంగానికి రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వంగా మారిందని ఉ




మ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయం ముందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా నిర్వహించిన రైతు పండుగలో పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరగని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. తుంగతుర్తి సొసైటీ కింద 830 మంది రైతులకు గాను రూ.5 కోట్ల 30 లక్షలకు పైగా రుణమాఫీ జరిగిందని, కొత్తగా రైతులకు రూ. ఒక కోటి 80 లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రం వైపు చూసే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఒక మోడల్ గా మార్చబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ లో బంగారు పతక విజేతను అభినందించిన డి.ఎస్.పి

మిర్యాలగూడ, నవంబర్ 30,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణానికి చెందిన



బాక్సింగ్ క్రీడాకారుడు పసుపులేటి శ్రీ చరణ్ ను శనివారం మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు తన కార్యాలయం లో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈనెల 20 నుండి 24 వరకు హైదరాబాదులో జరిగిన తెలంగాణ స్టేట్ ఎస్జీఎఫ్ అండర్ 19 బాక్సింగ్ టోర్నమెంటులో శ్రీ చరణ్ అత్యంత ప్రతిభ చూపి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా శ్రీ చరణ్ తో పాటు కోచ్ రవీందర్ గౌడ్ ను అభినందించారు. మరింత ప్రతిభ తో ముందు ముందు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## విజయోత్సవ సభకు బయలుదేరిన నాంపల్లి రైతులు

నాంపల్లి,నవంబర్,30(ప్రజాజ్యోతి): మహబూబ్నగర్ జిల్లా బ్రతుకూరు మండలంలో జరిగే రైతుల పండుగ విజయోత్సవ సభకు శనివారం నల్గొండ జిల్లా నాంపల్లి




మండలం నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి పిలుపు మేరకు భారీగా తరలి వెళ్లారు. మండలంలో ఉన్నటువంటి మండల అధికారి ఏవో, ఏ ఈ ఓ అధికారులు రైతులతో పాటు బస్సులో బయలు దేరాను. ఈ కార్యక్రమంలో మండల, స్థానిక కాంగ్రెస్ నాయకులు,స్థానిక రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని బయలుదేరారు.

## సీఎం సభకు బయలుదేరిన రైతులు.... జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, నవంబర్ 30,( ప్రజాజ్యోతి ): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహబూబ్ నగర్ రైతు పండగ మహాసభకు మిర్యాలగూడ నుండి భారీ ఎత్తున రైతులు తరలి వెళ్లారు. ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరుతున్న రైతులకు



స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ )జెండా జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పనిచేయటం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించాడన్నారు. ఒక్కో రైతుకు బోనస్ గా ఎకరానికి 12,000 చొప్పున అందజేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దే అని ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నది రేవంత్ సర్కార్ అన్నారు. మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగే రైతు పండగ కార్యక్రమం ద్వారా రైతులకు మేలైన సలహాలు, సూచనలు అందజేస్తూ, నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించేలా అధికారులు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి దేవ్ సింగ్, ఏవో సైదా నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, బెజ్జం సాయి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఉల్లాసంగా... ఉత్సాహంగా

**ప్రెస్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు**
**ఆటలు, పాటలతో సందడి చేసిన జర్నలిస్టులు**
**ఈ కార్యక్రమాల ద్వారా జర్నలిస్టుల మధ్య ఐక్యత పెరుగుతుంది**
**పలువురు సీనియర్ జర్నలిస్టులు**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నిత్యం క్షణం తీరిక లేకుండా ఉరుకుల పరుగుల జీవితంలో గడిపే జర్నలిస్టులు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ నలగొండ ఆధ్వర్యంలో శనివారం కార్తీక వనభోజన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని రాంనగర్ పార్కులో నిర్వహించారు. జర్నలిస్టులు అంతా ఒకచోట చేరి సందడి చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆటలు ఆడుతూ,పాటలు పాడుతూ సందడి చేశారు.ఒక కుటుంబ సభ్యుల్లా అందరూ ఒక్కచోట చేరి భోజనాలు చేశారు.
అంతకు ముందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా జర్నలిస్టుల కోసం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసిన నల్గొండ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల జర్నలిస్టుల మధ్య ఐక్యమత్యం






పెరుగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గౌరవ వెంకటేశ్వర్లు,సోమచంద్రశేఖర్,ఉపాధ్యక్షులు కట్టా సుధాకర్,విజయభాస్కర్, యాదయ్య,మదనాచారి, కార్యదర్శులు ఎండి. సయ్యద్,జూలకంటి అశోక్ రెడ్డి,వరకాంతం కిరణ్ రెడ్డి, ఉయ్యాల



అధ్యక్షుడు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన టీమ్ లకు ప్రెస్ క్లబ్ జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు,డి. సత్యనారాయణ,ఎం. యాదగిరి, లింగయ్య,సంయుక్త కార్యదర్శులు నేతి ఉపేందర్,నగరా భాస్కర్, బజరంగ్ ప్రసాద్, రవీందర్, పి.రామకృష్ణ,కార్యవర్గ సభ్యులు జె.కృష్ణ, సత్యనారాయణ, కనకయ్య, ప్రేమ్ కుమార్,అశోక్ కుమార్, బి. జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో సత్తా చాటిన గాంధీజీ విద్యార్థులు

### -విజేతలను అభినందించి సన్మానించిన ఎంఈఓ సుధాకర్ రెడ్డి

చండూర్, నవంబర్,30(ప్రజా జ్యోతి):
తెలంగాణ జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు- 2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం గత వారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో చండూరు మండలం నుండి స్థానిక గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివ ప్రియ




(10వ తరగతి), శిరంశెట్టి అక్షర (9వ తరగతి), ఎం.ఇందు (8వ తరగతి) ముగ్గురు విద్యార్థులు మండల మొదటి స్థానం సాధించి ఈనెల 28వ తేదీన నలగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొని జిల్లా స్థాయి తృతీయ స్థానం సాధించినారు. ఇట్టి విజేతలను మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్ రెడ్డి మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు ఈ టాలెంట్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నల్లగొండ జిల్లాలో మండల స్థాయిలో విజేతలైన 86 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారని మండల విద్యాశాఖ తరపున విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను మరియు ఉపాధ్యాయులను అభినందిస్తున్నానని తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, రఘు సురేష్, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ గ్రామ ప్రజల సమస్య లు ఖాళీ కుర్చీలకే చెప్పుకోవాలా...?

### విధి లైట్ లు లేక అంధకారం లోనే ఈ గ్రామం..

నడిగూడెం ,నవంబర్ 30, ప్రజా జ్యోతి:
గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య వస్తే గ్రామ పంచాయతీ కార్యాలయం కు వెళ్ళి సమస్య లు చెప్పుకుంటే ఎన్నో రోజుల తరువాత ఆ సమస్య కు పరిష్కారం దొరికేది కాని ఇప్పుడు సమస్య లు చెప్పుకోవడానికి వెళ్ళితే ఖాళీ కుర్చీలు తప్ప ఏ అధికారి కూడా కనిపించని పరిస్థితి మండలం లోని రామాపురం గ్రామం లో కనిపిస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామ సెక్రటరీ కి ఉన్నత ఉద్యోగం రావడం తో సెక్రటరీ ఉద్యోగానికి రిజైన్ చేసి వెళ్లడంతో తెల్లబల్లి గ్రామ సెక్రటరీ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రవళిక కు ఈ గ్రామ పంచాయతీ సెక్రటరీ గా అదనపు బాధ్యతలు ఇవ్వడం ఈ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా తహసీల్దార్ ఉన్నా సమస్య చెప్పాలి అంటే అధికారులు ఈ గ్రామానికి ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు పోతున్నారో, అసలు వస్తున్నారా లేదో కూడా తెలియడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.. గ్రామం లోని ఎస్సి, బీసీ కాలనీ లో విధి లైట్ లు వెలగకపోవడం తో ఆ రెండు కాలనీ లు అంధకారం లోనే ఉండి పోవాల్సిన పరిస్థితి వచ్చింది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామం లో డ్రైనేజ్ లు, విధులు చెత్త కుప్పలతో నిండిపోయి ఉంటున్నాయి. ఉన్నత అధికారులు స్పందించి ఈ గ్రామం లో సమస్య లకు చరమగీతం పాడలని, గ్రామానికి సెక్రటరీ ని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.



## హలో బీసీ - చలో ఢిల్లీ విజయవంతం చేయాలంటూ ర్యాలీ

మిర్యాలగూడ, నవంబర్ 30,( ప్రజాజ్యోతి ):
డిసెంబర్ 5,6 తేదీలలో ఢిల్లీలో తలపెట్టిన హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ శనివారం మిర్యాలగూడ పట్టణంలోని , కేఎల్ఎన్ కాలేజీలో, బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులతో ర్యాలీ నిర్వహించారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గల్లి నుండి ఢిల్లీ వరకు వెలుగెత్తి చాటెందుకు చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి పార్టీలకతీతంగా బీసీలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు , చేగొండి మురళీ యాదవ్,చవల వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ పాఠశాలల బంద్ విజయవంతం

మిర్యాలగూడ, నవంబర్ 30,( ప్రజాజ్యోతి ):




విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ చేపట్టిన పాఠశాలల బంద్ కార్యక్రమం శనివారం నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పలు సంక్షేమ వసతి గృహాలలో, పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. మెనూ పాటించకుండా నాసిరకం భోజనం వలన ఈ పరిస్థితి తలెత్తుతుందని, సీఎం రేవంత్ రెడ్డి వీటిపై దృష్టి సారించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన,డివిజన్ అధ్యక్షుడు జగన్,టౌన్ కార్యదర్శి న్యూమన్, అనిల్,అఖిల్,బన్నీ, బిస్మిల్లా, సూర్య, సైదులు,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ కౌంటర్ లన్ని చట్ట విరుద్ధమే..

ఆలేరు, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):
ఎన్ కౌంటర్ లన్ని చట్ట విరుద్ధమని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన జీవించే హక్కును హరించడమేనని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. ప్రతిఘటన ఉద్యమంలో పోరు బాటలు ప్రజల కోసం పోరాటాలు చేసి విరమణ కామ్రేడ్ అయిల వీరస్వామి 26వ వర్ధంతి సభ శనివారం ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో నిర్వహించారు. అంతకుముందు వర్ధంతి సందర్భంగా గ్రామ కార్యదర్శి అయిల యాకయ్య జండా ఎగరవేయగా అమరవీరులకు



రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే హక్కు భిన్నమైన రాజకీయాల్లో కలిగి ఉండడం, బావలను వ్యక్తం చేయడం లాంటి చర్యలను జీర్ణించుకొని పాలకవర్గాలు మనిషి యొక్క భావ స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నదని, ఒకే మతం, ఒకే పార్టీ అని విభజించి పాలించే దుర్మార్గమైన నీతికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం పరిపాలనను విమర్శిస్తే అక్రమ కేసులను బనాయిస్తూ విచారణ లేకుంటే జైల్లో బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఉదాహరణ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా ను హింసించి చివరికి ఎలాంటి నేరం చేయలేదని నిర్దోషిగా విడిచిపెట్టిన కొద్ది నెలలకి అనారోగ్యంతో చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రధానమైన హామీలను అమలు చేయకుండా, ఫార్మా లాంటి వాతావరణ విధ్వంసక పరిశ్రమల నెలకొల్పడానికి రైతుల, గిరిజనుల పట్టా భూములను దౌర్జన్యంగా గుంజుకుంటుందని వ్యతిరేకించిన ప్రజలు, రైతులను ప్రజాస్వామికంగా అణిచివేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, డివిజన్ కార్యదర్శిలు బెజడి కుమార్, ఇక్కిరి సహదేవ్, ప్రజాసంఘాల నాయకులు కళ్లెపు అడవయ్య, పద్మ సుదర్శన్, పెండ్యాల శ్రీనివాస్, గాజుల వెంకటేష్, మజ్జిగ సాయిలు, కల్లేపు శంకర్, కొమ్మిడి గోపాల్ రెడ్డి, గోవింద్, పరమేష్, ధార యాదగిరి, ఎలగందుల సిద్ధులు, రాచకొండ ఉదయ్ తదితరులున్నారు.

## యువకుడు మృతి

ఆత్మకూర్ ఎం నవంబర్ 30 (ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని రాయిపల్లి గ్రామానికి చెందిన జెట్ట నరేష్ (27) మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే..... నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ రాయపల్లి గ్రామానికి చెందిన జెట్ట కొమురయ్య సుమిత్ర దంపతుల ఒకానొక కుమారుడు అయితే అతను గత కొన్ని రోజుల కిందట నుంచి ఉద్యోగరీత్యా హైదరాబాదులో పనిచేస్తున్నాడు.. గత కొన్ని రోజుల కిందట వారి తల్లి అయిన సుమిత్ర అనారోగ్యంతో మృతి చెందింది. ఇదే క్రమంలో ఇంటి దగ్గరే ఉంటున్న నరేష్ ఒకేసారిగా శుక్రవారం రాత్రి భారీ కడుపు నొప్పితో బాధపడుతూ సమీపంలో ఉన్న భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు హైదరాబాద్ హాస్పిటల్ కి తీసుకెళ్లమని చెప్పారు.హైదరాబాద్ లో ఉన్న యశోద హాస్పిటల్ తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.



## ఘనంగా రంగ్ ఉత్సవ కార్యక్రమం

ఆత్మకూర్ ఎం నవంబర్ 30. (ప్రజా జ్యోతి) ముత్తిరెడ్డిగూడెం మానస విద్యా మందిర్ పాఠశాలలో శనివారం రోజున రంగు ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాసంస్థల చైర్మన్ తీగల జయలక్ష్మి .జోన్ జోసెఫ్ పాల్గొన్నారు. ఈ రంగ్ ఉత్సవ్ కార్యక్రమంలో అన్ని రకాల రంగుల గురించి అదే విధంగా ప్రతి రంగ్ కు ఒక ప్రత్యేకత తెలపడానికి ఈ యొక్క రంగ్ ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా నర్సరీ.ఎల్కేజీ యూకేజీ చిన్నారులు వారికి తెలిసిన ప్రత్యేకత తెలుపుతూ బుడిబుడి మాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.ప్రియాంక ఉపాధ్యాయ బృందం అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## చలి నుండి తట్టుకునేలా విద్యార్థులకు రగ్గులు, స్వెటర్లు అందజేయాలి

### - బిసి నేత లింగం గౌడ్

మిర్యాలగూడ, నవంబర్ 30,( ప్రజాజ్యోతి ):
చలికాలంలో దృష్టిలో పెట్టుకొని సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రగ్గులు, స్వెటర్లు అందజేయడంతో పాటు వసతిగృహాలలో గీజర్లు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినుల సమస్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నాణ్యతలేని దుప్పట్లు పంపిణీ చేయడంతో వాటితోటే విద్యార్థులు సర్దుకోవాల్సిన పరిస్థితి ఉందని, రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్నం దున విద్యార్థుల సౌకర్య కోసం వెంటనే నూతన రగ్గులు స్వెటర్లు పంపిణీ చేయాలని,గీజర్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిని కవిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతు సంబరాలు తిలకిస్తున్న రైతులు.

నడిగూడెం, నవంబర్ 30, ప్రజా జ్యోతి:
మహబూబ్ నగర్ లో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగ సంబరాలను నడిగూడెం మండల కేంద్రంలో గల రైతు వేదిక వద్ద ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు తిలకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రైతులకు కల్పిస్తున్న పలు పథకాలపై ఇచ్చిన సందేశాన్ని రైతులు తిలకించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఎంపీడీవో ఇమామ్, ఏవో దేవప్రసాద్ ఏఈవోలు పిచ్చయ్య, రేణుక, ఉప్పయ్య,మౌనిక రైతులు పాల్గొన్నారు.



## సింహగర్జనకు తరలిరావాలి

* మాల ఉద్యోగుల సంఘం నాయకుడు అలుక కిషన్ పిలుపు

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ, హైదరాబాద్ లో ఆదివారం నిర్వహించనున్న మాలల సింహగర్జనకు మాలలు, మాల ఉద్యోగులు స్వచ్ఛందంగా తరలిరావాలని మాల ఉద్యోగుల సంఘం నాయకుడు అలుక కిషన్ కోరారు. శనివారం సుభాష్ నగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాదిగ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిర్వహించనున్న సింహ గర్జనకు అందరూ ఐక్యంగా తరలివచ్చి మాలల సత్తాను ప్రభుత్వాలకు చూపించాలన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం కుట్ర కు తెర లేపుతున్నారని ఆయన విమర్శించారు. మాల సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్క ఉద్యోగి సింహగర్జనకు తరలిరావాలని కోరారు.



## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# రైతు పండగ సంబరాలు సరే..!





* రుణ మాఫీ కానీ రైతుల పరిస్థితి ఏమిటి..?
* క్షీరాభిషేకాలు సంబరాలు జోరు..?
* రెండు లక్షల లోపు అందరికీ వర్తించేనా..?
* టెక్నికల్ ఇష్యూ అన్నారు అధికారులు ప్రజా ప్రతినిధులు!
* అర్హులైన రైతుల రుణమాఫీ పరిస్థితి ఏమిటి..?
* ప్రతి జిల్లాలో కాల్ సెంటర్ ఫలితం శూన్యం..?
* రుణమాఫీ జాబితాను సరి చేస్తామన్నారు..?
* సరిచేసిన జాబితా లోని అర్హులకు మాఫీ వర్తించేనా..?

**రామారెడ్డి నవంబర్ 30 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఘనంగా రైతు సంబరాలు జరుపుతున్నాయి. ఈ సందర్భంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభకు రైతులు, ఆయా రంగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, భారీగా బహిరంగ సభకు బయలుదేరారు..!

ఇంతవరకు ప్రభుత్వం చేస్తున్న సంబరాలు సరే...! తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలోని ఆరు సంక్షేమ పథకాలలో భాగంగా పలు దఫాలుగా రుణ మాఫీ పథకాన్ని వర్తింప చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా రైతు రుణమాఫీ మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రైతులకు రుణమాఫీ వర్తింప చేసింది. ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసింది విధితమే.ఇందులో మిస్సయిన కొందరు రైతుల కు ఉపశమనంగా, తదుపరి లక్ష యాభై వేల రూపాయల రుణమాఫీ వర్తింపజేసింది. ఇంత వరకు రైతులకు సంతోషమే,మాఫీ అయిన రైతులకు మాత్రమే..?, మాఫీ కానీ రైతుల పరిస్థితి ఏమిటి.? అయితే కొందరు రైతులకు ప్రభుత్వం విడుదల చేసిన జాబితా లో పేరు ఉండి, రైతుకు సంబంధించిన బ్యాంక్ లిస్టు లో కొందరి పేర్లు రుణ ఖాతా పేరు సరిగ్గా లేకపోవడం, ఆధార్ కార్డు పేరు సరిగా లేకపోవడం వలన అగ్రికల్చర్ పోర్టల్ లో రైతుల యొక్క రుణ ఖాతా స్టేటస్ చూపించడం వలన రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని పై అధికారులకు, ప్రజాప్రతినిధులను రైతులు వివరణ కోరగా, సరైన సమాధానం లేక ఆన్లైన్లో పొరపాట్లు సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని చేతులెత్తేశారు..? ఈ విషయంపై రైతులకు ప్రశ్నార్థకంగా మారింది. ఇలా ఎందుకు జరిగింది. దీనిపైన ప్రభుత్వం స్పందించదా..? ప్రభుత్వ జాబితా ప్రకారం బ్యాంకు జాబితా కూడా కరెక్ట్ గా ఉండాలి. అలా ఎందుకు ఉండలేదు? అదేవిధంగా అర్హులైన రైతులకు రుణమాఫీ కొందరికి సంబంధించి 2 లక్షల రూపాయల లోపు ఉన్నవారి పేర్లు అర్హుల లిస్టులో జాబితాలో లేకపోవడం వల్ల రైతులు కొందరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గతంలో అధికారులు మాత్రం కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ కేటాయించారు. వారి వద్ద వివరణ ఏమీ లేదు వాళ్ళు చెప్పేది వస్తుందండి ప్రతి ఒక్కరికి వెయిట్ చేయాలి. అని అన్నారు ఇంతవరకు సమంజసమే. మరో జాబితా లిస్ట్ వస్తుంది. ఓపిక పట్టండి ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదు కచ్చితంగా మీకు రుణమాఫీ వర్తిస్తుంది. ఈ మాట ప్రతి ఒక్క రైతుకు చెప్పే వివరణ ఆ సమయంలో సమయానుకూలంగా మాట్లాడిన విషయం. తదుపరి వ్యవసాయ అధికారులతో, బ్యాంకర్లలో సమావేశాలు నిర్వహించి అర్హులైన రైతుల రుణ జాబితాలో ను సవరించడానికి మండల విస్తీర్ణ అధికారులతో సర్వే నిర్వహించారు. ఆ యొక్క సర్వే వివరాలు ప్రభుత్వానికి అందించామని అధికారులు వెల్లడించారు. ఆన్లైన్ చేసాము పొరపాట్లను సరిదిద్దామని అంటున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో మరోసారి అధికారులు చేపట్టిన సర్వే రిపోర్ట్ ప్రకారం ప్రస్తుతం ఇప్పటివరకు కూడా రైతులకు పూర్తిగా రుణమాఫీ కాలేదని బాధిత రైతుల ఆవేదన

### ప్రస్తుతం ప్రభుత్వం

చేతులు దులిపేసుకున్న వైనం? అని అంటున్న బాధితులు, టోల్ ఫ్రీ వాళ్ల వద్ద ఎలాంటి డాటా లేకపోవడం ఆశ్చర్యకరం, ప్రభుత్వం ప్రకటన రైతులకు మనోధైర్యాన్ని కల్పించాం. పూర్తిగా మాఫీ చేసేసాం. అనే మాట ప్రభుత్వం చెప్పుకొస్తుంది. ప్రస్తుతరణంలో మాత్రం దేవుడెరుగు, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ జాబితా కేవలం ప్రామాణికంగానే పరిగణించబడుతుంది అని ప్రభుత్వం తెలిపిన మాట, కేవలం కుటుంబానికి రెండు లక్షల వరకు మాత్రమే అనే నిబంధన ప్రకారం, కొందరు నూతనంగా పెళ్లి అయిన వారు కొత్త రేషన్ కార్డు కొరకు రేషన్ కార్డు నుండి పేర్లు తొలగించుకున్న వారు చాలా మంది రైతుల ఉన్నారు.వారి పరిస్థితి ఏమిటి? వారికి రుణమాఫీ ఏ విధంగా వర్తింప చేశారు. అదేవిధంగా బ్యాంకులో రుణ గ్రహీత పేరు సవరించుకోవాలి అనే విషయం అగ్రికల్చర్ ఆన్లైన్ పోర్టల్ లో ఒక అంశం గాని మిగిలిపోయింది. ఈ అంశం అష్టగానే మిగులుతుందా..

ఓవైపు ప్రభుత్వం సంబరాలు జరుపుతుంటే అర్హుల జాబితా లిస్టులో పేర్లు లేని రైతులు బిక్కుబిక్కుమంటూ ముఖాన్ని చాటేసారు. ఇప్పటివరకు మూడు విడతల రుణమాఫీ వర్తింపజేసిన ప్రభుత్వం లాస్ట్ విడత లోనైనా రుణమాఫీ వర్తిస్తుంది అనే సందిగ్ధంలో రైతులు కళ్ళు కాయలు కాసుకుంటూ చూస్తున్నా తరుణంలో ప్రభుత్వం రైతు సంబరాలు చేయడం ఇంతవరకు సమంజసం అని రైతులు వాపోతున్నారు. రుణమాఫీ వర్తించ లేదు, మాఫీ వర్తిస్తుందా లేదా అని బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ ప్రజా ప్రతినిధుల చుట్టూ, అదేవిధంగా ప్రభుత్వమే ఏర్పాటు చేసిన కార్ సెంటర్లకు ఫోన్లు చేసి విసిగిపోయిన బాధితుల సంఖ్య సమస్యగా మారింది. చివరకు ప్రభుత్వం ఈ విషయంపై రైతులకు అందరికీ మేలు జరిగే విధంగా ఈరోజు జరిగే భారీ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధిత రైతు కుటుంబాలకు ఎలాంటి వరాలు కురిపిస్తారని ఇకనైనా పకడ్బందీగా అందరికీ మేలు జరిగేలా రుణ మాఫీ విషయంలో కార్యచరణ అధికారులు సవరించిన జాబితాను పరిగణలోకి తీసుకొని అర్హులైన అందరికీ రుణమాఫీ వర్తించేలా చూడాలని కోరుతున్నారు.

రైతు రుణమాఫీ జాబితాను మరోసారి పరిశీలించి బ్యాంకులో రుణం తీసుకున్న జాబితాను, వ్యవసాయ శాఖ అనుబంధంతో జాబితాను మరోసారి పునరుద్ధరించి స్పష్టమైన ప్రణాళికతో రుణమాఫీ వర్తించని రైతులను గుర్తించి వారికి రుణమాఫీ వర్తించే విధంగా ప్రభుత్వం కట్టుదితమైన చర్యలు తీసుకోవాలని రుణమాఫీ కానీ రైతులకు న్యాయం చేయాలని కోరుకున్నారు.

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:నిజామాబాద్, నవంబర్ 30 :** మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ ను, నర్సింగ్ విద్యార్థినులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రవేశాలు పూర్తి స్థాయిలో జరిగాయా? బోధనా తరగతులు సక్రమంగా కొనసాగుతున్నాయా? అని ఆరా తీశారు. నర్సింగ్ కాలేజ్, స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ, ప్రధాన రహదారి నుండి కాలేజీ వరకు రోడ్డు నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కంపోనెంట్ నిధులతో రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంజూరీ లభించిన పనులను తక్షణమే ప్రారంభించాలని, వివిధ దశలలో పెండింగ్లో ఉన్న ఇతర పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మోనికా విలాసిని తదితరులు ఉన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లికి చెందిన ఎల్లమ్మ అనే మహిళ ఇంట్లో దుండుగులు శుక్రవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఎల్లమ్మ తన ఇంటికి తాళం వేసిన వెళ్లగా, దుండుగులు తాళాన్ని పగులగొట్టి బీరువాలోని ఐదు తులాల బంగారం, నలభై తులాల వెండి, నగదు ఎత్తుకెళ్లారు. బాధితురాలి కొడుకు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

## ఆహార కల్తీపై అవగాహన సదస్సు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆహారం, పాలల్లో కల్తీపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి పేర్కొన్నారు. రుద్రూర్లోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులు, ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆహారంలో కల్తీ జరిగితే నష్టపరిహారం పొందేందుకు రక్షణ చట్టం-2019 ద్వారా సాధ్యమవుతుందనే అవగాహనను వినియోగదారులకు కల్పించాలన్నారు. విద్యార్థి స్థాయిలోనే కల్తీపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో సీసీఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మెగిలిచర్ల సుదర్శన్, గౌరవ అతిథిగా అంజయ్య, అసోసియేట్ డీన్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

- బిఆర్ఎస్ నాయకులు



**రామారెడ్డి నవంబర్ 30 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్న సందర్భంలో పాఠశాలలోని భోజనశాలను పరిశీలించిన మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు, పిల్లలకు పెట్టె భోజనం నాణ్యంగా ఉండాలని లేని పక్షంలో అధికారులను, ప్రభుత్వాన్ని నిలదీయడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలోనూ, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరిగ్గా అందించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏక్కడ చూసిన వైఫల్యాలు కనిపిస్తున్నాయని దుయ్యబట్టడం జరిగినది. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని చదువులను రాబోయే రోజులలో ఉన్నత స్థానంలో ఉంచాలని అన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారులను నిర్బంధించడం జరుగుతుందని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్, మాజి మండల జనరల్ సెక్రెటరీ మైపాల్, బల్దేవ్ అంజయ్య, లక్ష్మణ్, మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, పూసల లింగం, పాల్గొనడం జరిగింది.

## జీవన్ రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర



**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వినయెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే జీవన్రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నందిపేటలో కాంగ్రెస్ నాయకులు జీవన్రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని జీవన్రెడ్డిని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నందిపేట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతా రైతులు పండగ జరుపుకుంటే, రైతులపై బిఆర్ఎస్ మొసలి కన్నీరా..?



*జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి నవంబర్ 30 (ప్రజా జ్యోతి)** రాష్ట్రమంతా రైతులు పండగ జరుపుకుంటే, బిఆర్ఎస్ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని శనివారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రైతుల అభివృద్ధి ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేసిన ఘనత, రైతు భరోసా, పంటల బీమా, సన్న రకం వడ్లకు రు 500 బోనస్, వంటి పథ కాలతో రైతును ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ కు మింగుడు పడకనే, రాద్ధాంతం చేస్తుందని , ప్రజల పక్షాన సూచనలు ఇవ్వవలసిన ప్రతిపక్షం పసలేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అధికారులపై దాడులు చేయించడం, అధికారులను కించపరుస్తూ మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని, దొరల అహంకారాన్ని ఇకనైనా తగ్గించుకోవాలని, లేదంటే ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు.

## కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి శనివారం ఢిల్లీలో కలిశారు. నియోజకవర్గం నుంచి నిర్మల్ కు, నందిపేట్ నుంచి నవీపేట్ వరకు నాలుగు లైన్ల రహదారి కోసం విన్నవించారు. అలాగే ఆర్మూర్ నుంచి నందిపేట్ మీదుగా నిర్మల్ వరకు రోడ్డు విస్తరణ చేయాలని, ఇతర పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.



## మండల ఉపాధ్యక్షుడు గైని శివాజీకి ఘనంగా సన్మానం

**తాడ్వాయి నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొని విజయవంతంగా స్వగ్రామానికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల ఉపాధ్యక్షుడు గైనీ శివాజీకి సంగోజివాడి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేయడం జరిగింది. 26 న రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొని తన స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు శివాజీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గడ్డం లింగం ,యూత్ అధ్యక్షులు ప్రశాంత్, మైనార్టీ అధ్యక్షులు మహబూబ్, గంగారం, భూమయ్య, బాలరాజు, లింగం, చిన్న సాయిలు ,ఆసిఫ్, సత్యం, హామీద్, రాములు, పెద్ద నరసింహులు, రవి, శంకర్ ,రాజేందర్, ఫరూక్, రాజు, ప్రకాష్ ,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాకు విద్యాశాఖ ఆర్జేడీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ శనివారం జిల్లాలో పర్యటించారు. ఆయనతోపాటు గతంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పని చేసిన దుర్గాప్రసాద్ కూడా ఉన్నారు. డిచ్ పల్లి కేజీబీవీని సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే జిల్లా కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేసిన శంకర్ పదవీ విరమణ చేయడంతో ఆయనను సన్మానించారు. అయితే పాత డీఈవో దుర్గాప్రసాద్ పై విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చినట్లు పలువురు ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుతున్నారు. గతంలో జిల్లా డీఈవోగా దుర్గా ప్రసాద్ ఉన్న సమయంలో పలు అక్రమాలకు పాల్పడ్డారని, దీంతో విచారణ చేపడుతున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఆర్జేడీని వివరణ కోరగా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. అలాగే జిల్లా కేంద్రంలోని దారుగల్లి ప్రభుత్వ పాఠశాలలో విచారణ కూడా చేపట్టినట్లు తెలిసింది.



# ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి



**డిసెంబర్ 1 నుంచి 9 వరకు ఉత్సవాలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ ( ప్రజాజ్యోతి ) 30.11.24** ప్రజా పాలన విజయోత్సవాలను అధికారులందరూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని శనివారం అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు సంబంధిత వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు,మండల, గ్రామ ప్రత్యేక అధికారులతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణ కార్యక్రమాన్ని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన ,ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అన్ని మండల కార్యాలయాల్లో ప్రభుత్వ లోగో ఏర్పాటు చేసుకోవాలని, అన్ని కార్యాలయాలు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఆయా శాఖల వారీగా విజయ గాధలను ఇవ్వాలని సూచించారు. డిసెంబర్ 7, 8, 9వ తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుంచి 11వ తేదీల మండల స్థాయిలో, 16-21 వరకు జిల్లా స్థాయిలో సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించాలని, ఆ తదుపరి నెగ్గిన ఆటగాళ్లను రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఈ మేరకు పాఠశాలల పీఈటీల సహకారంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని సూచించారు.

**ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు 2024**
**రోజు వారీ కార్యక్రమాలు**

**డిసెంబర్ 1, 2024**

- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 2వ దశకు శంకుస్థాపన కార్యక్రమాలు.
- విద్యార్థుల కోసం వ్యాస రచన పోటీలు.
- సీఎం కప్ పోటీలు (డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 8 వరకు)

**డిసెంబర్ 2, 2024**

- 16 నర్సింగ్ మరియు 28 పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం.
- 213 కొత్త అంబులెన్సులు ప్రారంభం.
- 33 ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ల ప్రారంభం.
- ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్ జెండర్ల పై పైలట్ ప్రాజెక్టు.

**డిసెంబర్ 3, 2024**

- హైదరాబాద్ రైజింగ్ కార్యక్రమాలు.
- ఆరంగర్ నుండి జూ పార్క్ ఫ్లైఓవర్ ప్రారంభం.
- రూ. 150 కోట్లు విలువైన బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభం.

**డిసెంబర్ 4, 2024**

- తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ భవన శంకుస్థాపన.
- వర్చువల్ సఫారి మరియు వృక్ష పరిచయం కేంద్రం ప్రారంభం.
- 9,007 మందికి నియామక పత్రాల పంపిణీ.

**డిసెంబర్ 5, 2024**

- ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం.
- స్వయంసహాయక గ్రూపుల్లో చర్చలు
- 3 (మేడ్చల్, మల్లేపల్లి, నల్గొండ లో) అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ప్రారంభం.
- ఘట్ కేసర్ లో బాలికల ITI కాలేజీ ప్రారంభం.

**డిసెంబర్ 6, 2024**

- యాదాద్రి పవర్ ప్లాంట్ లో విద్యుదుత్పత్తి ప్రారంభం.
- 244 విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన.

**డిసెంబర్ 7, 2024**

- స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం.
- పోలీస్ బ్యాండ్ ప్రదర్శన.
- తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు.

**డిసెంబర్ 8, 2024**

- 7 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ప్రాజెక్టుల ప్రారంభం.
- 130 కొత్త మీ సేవల ప్రారంభం.
- యంగ్ ఇండియా యూనివర్శిటీకి శంకుస్థాపన.
- తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక వేడుకలు.

**డిసెంబర్ 9, 2024**

- లక్షలాది మంది మహిళా శక్తి సభ్యుల సమక్ష్యంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.
- ట్యాంక్ బండ్ మీద ముగింపు వేడుకలు
- డ్రోన్ షో, ఫైర్ వర్క్, ఆర్ట్ గ్యాలరీ, వివిధ స్టాళ్ల ఏర్పాటు

కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు చట్టరిత్య నేరం

**✻DHEW జెండర్ స్పెషలిస్ట్ కవిత**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 30** బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని DHEW జెండర్ స్పెషలిస్ట్ కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుల్తానా అన్నారు శనివారం రోజున మండల పరిధిలోని కొత్తచెరువు తాండ అంగన్వాడి సెంటర్లు సెక్టార్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు జరగకుండా చూడాలని 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు వివాహం చేస్తే చైల్డ్ హెల్ప్ నెంబర్ 1098 ఫోన్ చేయాలని సూచించారు. ఆడపిల్లల అక్రమ రవాణా, అక్రమ దత్తత జరిగిన సమాచారం ఇవ్వాలని అలాగే మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 నంబర్ కు ఏదైనా అత్యవసర పరిస్థితిలో నెంబర్ ఉపయోగించుకోవాలని వివరించడం జరిగింది మత శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు ముక్తభారత్ కార్యక్రమ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ అంగన్వాడి టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## మహబూబ్ నగర్ రైతు పండుగ

**✻బహిరంగ సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు**
**✻మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్30** మహబూబ్ నగర్ లో రైతు పండుగ భారీ బహిరంగకు కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం రోజున భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు, రైతు కూలీల పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి కృషి చేస్తున్నారని వారు అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ఘనత మనప్రజా ప్రభుత్వనికి దక్కుతుందని వారు అన్నారు..

గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, సన్న ధాన్యానికి క్వింటల్ కు 500 రూపాయలు బోనస్ అందజేయడంతో రైతుల మోఖంలో వెలుగులు నిండాయని వారు అన్నారు. అదే విధంగా సంక్రాంతి నుండి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 7500 పెట్టుబడి సహాయం అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారని త్వరలోనే నెరవేరబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు


## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

**జహీరాబాద్, నవంబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రం లోని బర్దిపూర్ రైతు వేదికలో మహబూబ్‌నగర్ జిల్లాలో నవంబర్ 28 నుండి 30వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు భాగంగా రైతు పండగను శనివారము తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేచించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బర్దిపూర్ రైతు వేదికలో వీక్షించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పాల్గొనడం జరిగింది. వ్యవసాయం, ఉద్యానవన పశుసంవర్ధక మరియు మత్స్య పరిశ్రమలలో ఆవిష్కరణలపై శిక్షణలు మరియు వర్క్‌షాప్‌లు మరియు వ్యవసాయ యాంత్రీకరణ వంటి ప్రభుత్వ పథకాలు, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, పురుగుమందులు లేని సాగులు మొదలై నవి. మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, విజయ గాథల గురించి వీడియోలు. పచ్చిరొట్ట ఎరువు, మట్టి నమూనాల సేకరణ, విత్తన శుద్ధి, కలుపు నిర్వహణ, జీరో టిల్లేజ్ మొక్కజొన్న, వరి ఎండు ప్రత్యక్ష విత్తనాలు, వరి, మొక్కజొన్న, పత్తి మరియు వేరుశనగపై ప్లానర్ రక్షణ, గడ్డిని కాల్చడం, రైతు విజయ గాథలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, వినోద్, మరియు ఉద్యానవన శాఖ అధికారులు సునీత పండరి పశు సంవర్దన శాఖ హర్షవర్ధన్ ఏ ఈ ఓ లు మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వెల్మకన్న బాల వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**✻ ఆలయం వద్ద అన్నదాన వితరణ**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్30** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూ జలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అ నంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు . గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రా మ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మాలల ఐక్యతను చాటేందుకే సింహ గర్జన సభ



**-మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 30** మాలల ఐక్యతను చాటేందుకే డిసెంబర్ 1న హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో మాలల సింహ గర్జన సభ నిర్వహిస్తున్నామని మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ తెలిపారు. శనివారం వారు కౌడిపల్లి లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారని తమకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని తమ జనాభా తక్కువగా ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341 కి వ్యతిరేకంగా ఉందని చెప్పారు. తప్పుడు ప్రచారంతో రాబోయే రోజుల్లో రిజర్వేషన్లు రద్దు చేసే అవకాశం ఉందని దీంతో మాలలు దీనస్థితిలో ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని ఉన్నప్పటికీ రిజర్వేషన్ ఎక్కడ ఇవ్వడం లేదని వరుసగా రెండుసార్లు మాలలు రిజర్వేషన్ పొందితే దానినే కొనసాగించాలని తెలిపారు. మాలలు రాష్ట్రంలో రెండవ స్థానంలో జనాభ కలిగి ఉందని, రిజర్వేషన్ కోటాలో కూడా మాలలకు స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మాలల ఆత్మగౌరవం కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మాలలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నేడు హైదరాబాదులో జరిగే మాలల ఆత్మగౌరవ సభకు మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు భూషణం, సంజీవులు, అనిల్, మహిపాల్, కుమార్, రత్న, ప్రభాకర్ ఉన్నారు.

## బెల్ట్ షాపులో వాటా ఎంత వైన్ షాప్ లో ఎక్సైజ్ అధికారుల ఆరా...

- **కళ్ళకల్ వైన్ షాపులో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు**
- **వివరణ కోసం మీడియాకు ముఖం చాటేసిన ఎక్సైజ్ ఎస్సై**
- **తూతూ మంత్రంగా తనిఖీలతో మామూళ్ల వసూళ్లు**



**మనోహరాబాద్,నవంబర్ 30(ప్రజాజ్యోతి)** మండలంలోని బెల్ట్ షాపులలో ఒక్క క్వాటర్ బాటిల్ పై 20 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. నర్సాపూర్ ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ తమకు అందిన కాడికి దోచుకొని మాకేమీ తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కళ్ళు దుకాణ్ మొదలు పెడితే ప్రతి బెల్ట్ షాపు వరకు మనోహరాబాద్ మండలంలో మామూలు తప్పడం లేదని పలువురు వ్యాపారవేత్తలు వాపోతున్నారు. శనివారం కళ్ళకల్ ఓ వైన్ షాప్ లో నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై తో తన సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా ప్రజా జ్యోతి కి కంటపడ్డారు. దీంతో పలు విషయాలు తెలిపాలని ఎక్సైజ్ ఎస్సై వివరణ కోసం అడగగా మీడియాకు ముఖం చాటేసి టాటా సుమో వాహనంలో వెనుతిరిగి వెళ్లిపోయారు. తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ మీడియాకు ఎలాంటి వివరాలు ఇవ్వకుండా నెలవారి మామూలుగా వసూలు చేస్తున్నారని పలువురు విశ్వసనీయ సమాచారం. ఎక్సైజ్ ఎస్ఐ ని దగ్గరకు వెళ్లి తనిఖీపై వివరణ ప్రజా జ్యోతి అడగగా ఏమీ లేదంటూ నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై హితో పలికారు. ఇదే మీ చూద్దామని అడగగా ఏమైనా ఉంటే ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నో అడగాలి అని నమ్మబలికారు. కలకల్, పారిశ్రామిక ప్రాంతం కావడంతో గంజాయి పట్టుకోలేని దుస్థితి ఏర్పడింది. ఇలాంటి ఎక్సైజ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి కళ్ళు దుకాణాలతో మొదలు పెట్టుకొని బెల్టు షాపులతో సప్త సంబంధాలు తో బస్సులకు పాల్పడుతున్నట్లు పలువురు వ్యాపారవేత్తలు ఆరోపిస్తున్నారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన


ప్రజాజ్యోతి
మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి సారూ...



**-రాంసాన్ పల్లి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్**
**-ప్రారంభించనున్న ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం**

**అందోలు, నవంబర్ 30( ప్రజాజ్యోతి):** మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి సరూ.. అంటూ ప్రజాజ్యోతి ప్రచురించిన కథనానికి స్పందనగా రాంసాన్ పల్లి కూడలి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ అందుబాటులోకి రానుంది. సంగారెడ్డి జిల్లా అందోలు మండలం రాంసాన్ పల్లి, ఎర్రారం నేరడిగుంట గ్రామాల కూడలి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల గ్రామాలైన రాంసాన్ పల్లి తాండ, కొత్తపల్లి, కన్సాన్ పల్లి, కిచ్చన్న పల్లి, దానంపల్లి గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పరిసర గ్రామాల ప్రజారవాణా అవసరాన్ని గతంలో ప్రజాజ్యోతి ప్రచురించింది. సమస్య పరిష్కారానికి, అవసర ప్రాధాన్యతకు అనుగునంగా ఆర్టీసి రెక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయుటకు నారాయణఖేడ్ డీపో మేనేజరు సుముఖత వ్యక్తం చేసారు. సోమవారం అనగా 02-12-2024న రాంసాన్ పల్లి, నేరడిగుంట, ఎర్రారం గ్రామాల కూడలి వద్ద రెక్వెస్ట్ స్టాప్ ను ఖేడ్ డీపో మేనేజరు మల్లేశం ప్రారంబించనున్నారు. రెక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుతో పరిసర గ్రామాల ప్రజల ప్రజారవాణా సులభతరం కానుంది. చాలా కాలంగా విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు రెక్వెస్ట్ స్టాప్ కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడంతో వారు సంతోషపడుతున్నారు.

**రెక్వెస్ట్ స్టాప్ ప్రారంభం సందర్భంగా**
**దివ్యాంగులకు బస్ పాస్ మేళ**

రాంసాన్ పల్లి కూడలి వద్ద రెక్వెస్ట్ స్టాప్ ప్రారంభం సంద ర్భంగా దివ్యాంగులకు బస్ పాస్ మేళ కార్యక్రమం చేపడు తున్నట్లు ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. విద్యార్థులు పరిసర గ్రామాల ప్రజల వినతుల మేర కు రాంసాన్ పల్లి కూడలిని ఆర్టీసీ రెక్వెస్ట్ స్టాప్ గా పరిగ నిస్తూ సోమవారం రెక్వెస్ట్ స్టాప్ ప్రారంభం చేస్తున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా రాంసాన్ పల్లి కూడలి వద్ద దివ్యాంగులకు బస్ పాస్ సౌకర్యం కల్పించుటకు ప్రత్యేక కౌంటరు ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన దివ్యాం గులు తమ సదరం సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్ కాపీ లతో పాటు ఒక ఫోటో 50రూపాయలతో సోమవారం రాం సాన్ పల్లి వద్ద ఏర్పాటు చేసే బస్ పాస్ మేళ కు హజరు కావాలని తెలిపారు. సోమవారం నిర్వహించే ఈ ప్రత్యేక కౌంటర్ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటుందని, విద్యార్థులు కొత్త బస్ పాస్ లు మరియు రెన్యూవల్ సౌక ర్యం పొందవచ్చని అన్నారు. పూర్తి వివరాలకు మార్కెటింగ్ సేల్ ఇన్చార్జి పాండు 9441071134, డిఎం 995922 3170 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సదవ కాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఉపయో గించుకోవాలని డిపో మేనేజర్ మల్లేశం కోరారు.



## ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**జగదేవపూర్:నవంబర్30(ప్రజాజ్యోతి)** సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలంటూ ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు దయానంద్, ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల వనరుల కేంద్రం వద్ద సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 22 వేలమంది సమగ్ర శిక్ష అభియాన్ లో విధులు నిర్వర్తించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న నేటికీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోతే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకాడేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు గోవర్ధన్, నర్సింలు, రమాదేవి, కవిత, పోచమ్మ, స్వప్న పలువురు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు**



**రాయపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి** గజ్వేల్ మండలం బేజుగమ గ్రామంలో శనివారం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచోద్యమాన్ని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు నిర్వహించారు, ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్నారు, భారత రాజ్యాంగం ద్వారానే అన్ని కుల వర్గాలకి రాజకీయ రంగంలో ఆమోదించారన్నారు. తెలంగాణ రెండవ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి గారు 6 గ్యారంటీ తుంగలో తొక్కేసిందన్నారు, అణగారిన వర్గాల బహుజన పిల్లలు ఎస్సీ,బీసీ హాస్టల్ చదువుతున్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే ఇబ్బందులకు గురవుతుందన్నారు, చనిపోయిన విద్యార్థుల మరణాన్ని పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు, తెలంగాణ గురుకుల హాస్టల్స్ లో ఉండాల్సిన వసతులు కనీసం లేవన్నారు, మీ ప్రభుత్వం ఏర్పాటు ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ద్వారా అయినా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని దళిత బహుజన ఫ్రంట్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ప్రశాంతంగా పౌర హక్కుల దినోత్సవం

### -అందరూ సోదర భావంతో మెలగాలి
### -కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి
### -తాండూర్ తాహసిల్దార్ తార సింగ్

తాండూర్ నవంబర్ 30 ప్రజా జ్యోతి:– వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో రెవెన్యూ,పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో పాటు, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రశాంతంగా పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి, తాండూర్ తాహసిల్దార్ తారా సింగ్ లు మాట్లాడుతూ గ్రామములోని అన్ని మతాలు కులాలకు చెందిన ప్రజలు సోదర




భావంతో మెలగాలని సూచించారు. నీదో కులం నాదో కులం అంటూ అసమానతలు పెట్టుకోకూడదని చెప్పారు. ఎవరైనా కూడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే తగిని చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్,సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ గోవింద్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎంపిటిసి రఘునందన్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పౌరులు తమ హక్కులను పొందాలి

### ఎవరైనా కించపరిస్తే చర్యలు సివిల్స్ రైట్స్ డే అవగాహన సదస్సులో తహశీల్దార్ ఎస్ఐ ఏఎంసి వైస్ చైర్మన్

బషీరాబాద్ నవంబర్ 30 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలం కుపన్ కొట్ గ్రామంలో శనివారం రోజు పౌర హక్కుల దినోత్సవం( సివిల్స్ రైట్స్ డే) హెచ్ డబ్ల్యు ఓ హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బషీరాబాద్ తహశీల్దార్ వెంకటేష్, ఎస్ఐ శంకర్, ఏం సి వైస్ చైర్మన్ చందర్ నాయక్, పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ సమాజంలో పౌరులందరూ తమ హక్కులను పొందాలని అన్నారు. పౌరుడు తమ హక్కులను వినియోగించడంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి నెల ఆఖరిలో గ్రామాలలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

యాలాల్ నవంబర్ 30 ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కను హైదరాబాదులో యాలాల మండల సీనియర్ నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, అక్కంపల్లి మాజీ తాజా



సర్పంచ్ లక్ష్మీనారాయణ స్థానిక శాసనసభ్యులు మనోహర్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. మండల అభివృద్ధిపై చర్చించి మండలానికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా మండలాభివృద్ధికి సహకరిస్తారని హామీ ఇచ్చారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులే

**-ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు**

తాండూర్ నవంబర్ 30ప్రజా జ్యోతి :– తాండూర్ హైదరాబాద్ ప్రధాన రోడ్డు నుంచి కోకట్ వెళ్ళే మార్గంలో ఇద్దరు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తుండగా ఎక్సైజ్ శాఖ అధికారులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. తాండూర్ ఎక్సైజ్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ శాఖ వికారాబాద్ జిల్లా డీపీఈఓ విజయ భాస్కర్ గౌడ్ ఆదేశాల మేరకు డీటీఫ్ వికారాబాద్ ప్రత్యేక బృందం కోకట్ నుండి తాండూరు వెళ్లే రోడ్డులో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు తాండూర్ పట్టణానికి చెందిన మహమ్మద్ హుసేన్ తండ్రి అజీజ్ , ఇమ్రాన్ చందన కేరి తండ్రి మహబూబ్ బేగ్ మియా లు బహిరంగంగా ప్రదేశంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మద్యం సేవిస్తూ కనిపించారని చెప్పారు. గమనించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరం అని తెలిపి వారి ఇరువురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని చెప్పారు. తదుపరి తాండూర్ మున్సిఫ్ కోర్ట్ న్యాయమూర్తి ముందు హాజరు పరుచడంతో కేసును పరిశీలించిన న్యాయమూర్తి ఇద్దరు వ్యక్తులపై ఒక్కొక్కరికి రూ 1000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని వెల్లడించారు. ఈ విధంగా బహిరంగ ప్రదేశాల్లో ఎవ్వరైనా సరే మద్యం సేవించిన వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని హెచ్చరించారు.

## బషీరాబాద్ మండలానికి రెండు కోట్ల 75 లక్షలు నిధులు మంజూరు

బషీరాబాద్ నవంబర్ 30 ప్రజా జ్యోతి:
2024-25 సంవత్సరానికి గాను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా బషీరాబాద్ మండలానికి రెండు కోట్ల 75 లక్షల రూపాయలు మంజూరైనట్లు, ఇట్టి నిధులు గ్రామాల్లో ప్రజల అవసరాలను బట్టి నాణ్యమైన సిసి రోడ్డు పనులకు ఉపయోగించుకోవాలని ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన విజయయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ మూడో తారీఖు నాడు బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలను పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు



## అక్రమ అరెస్టులతో విద్యార్థుల ఉద్యమం ఆపలేరు: ఏబీవీపీ

### - గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
### - సంవత్సరం గడవక ముందే 51 మంది విద్యార్థుల పోయినా ప్రాణాలు
### - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి గణేష్

పరిగి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):
ఏబీవీపీ పరిగి శాఖ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయుకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి గణేష్




మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని, కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ జరిగి ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురి అవుతున్నారని, ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని వారు మృత్యుని జయించి బతికారు అని అన్నారు. ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుందని మద్యానికి మంత్రి వున్నారు కాని విద్యకు మంత్రి లేరని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు, ఎక్కడైనా ఏమైనా సంఘటన అధికారులు అస్సలు స్పందించడం లేదు, అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అన్నారు. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రిపేర్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీష్ రావు,పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్, సంయుక్త కార్యదర్శిలు ప్రశాంత్, ప్రవీణ్, మహిళా కన్వీనర్ గాయత్రి, సంతోషా, హాస్టల్ కన్వీనర్లు ధనరాజ్,సాయి విశ్వనాధ్, సోషల్ మీడియా రఘు, మహేష్, ఖేల్ కన్వీనర్ ఎన్. మహేష్ రాథోడ్, అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని క్రీడా పోటీల్లో రాణించాలి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 ( ప్రజా జ్యోతి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని ది ఇంగ్లీష్ స్కాలర్స్ హై స్కూల్ వారు ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ మరియు గేమ్స్ యొక్క కార్యక్రమమ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ







గారు. మాట్లాడుతూ క్రీడా పోటీ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొమెంటోలనూ అందజేశారు. వారు



మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలి మరియు అదేవిధంగా అన్ని క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని రాణించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం, మరియు స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది: వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,నవంబర్ 30 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, శనివారం కూకట్పల్లి డివిజన్ ప్రగతి నగర్ బూటన్ దేవి (60,000/-),చందానగర్ డివిజన్ పిఏ నగర్ మునిశేఖర్ (60,000/-),పిఏ నగర్ ఆనంద్ కుమార్ (60,000/-),హఫీజ్ పెట్ డివిజన్ గంగారాం యాదమ్మ (52,500/-),వివేకానంద నగర్ డివిజన్ శంకర్ (57,500/-) కి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి భాదితులకు చెక్కులు అందజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లేబర్ సెల్ చైర్మన్ శ్రీ.నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ నాయకులు శ్రీమతి.కల్పన ఏకాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు భాష్పాక యాదగిరి,రవి కుమార్ నాయీ,అయాజా న్,విష్ణు, పరుశురాం,సురేష్,



ప్రదీప్,రవి కుమార్ గౌడ్,రాంచందర్ గౌడ్,వెంకట్ రెడ్డి,ఇస్మాయిల్,నితిన్ గౌడ్, ఇతర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు, సైనికుడి ఆవశ్యకతను పిల్లలకు తెలియజేస్తూ ఇలాంటి ఫుడ్ ఫెస్ట్ నిర్వహించడం అభినందనీయం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (ప్రజాజ్యోతి)
131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ నందు జై కిసాన్ – జై జవాన్ థీమ్ తో



నిర్వహించిన రైతు బజార్ ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... దేశానికి రైతు, సైనికులు ఇద్దరూ ముఖ్యమేనని, రైతు సైనికుడి ఆవశ్యకతను పిల్లలకు తెలియజేస్తూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించిన స్కూల్ యాజమాన్యానికి నా అభినందనలు



తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సంపత్ గౌడ్, చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర్ రావు గారు తదితరులు పాల్గొన్నారు.

## మెను ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి

### -విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అధికారులు

తాండూర్ నవంబర్ 30 ప్రజా జ్యోతి :– ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనంలో ఏ మాత్రం నాణ్యత లోపించినా చర్యలు తప్పవని తాండూర్ తాహసిల్దార్ తారాసింగ్ హెచ్చరించారు. శనివారం రోజు తాండూరు మండలం





మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన తాసిల్దార్ తారా సింగ్, ఎంపీడీవో విశ్వ ప్రసాద్, కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి లు విద్యార్థులతో పాటు మధ్యాహ్నం భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం ను విద్యా శాఖ సూచించిన విదంగా మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అదేవిధంగా కూరగాయలు, పప్పు,అన్నం సిద్ధం చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాసిరకంగా భోజనం తయారు చేయడంతోనే ఫుడ్ పాయిజన్ కు దారి తీస్తుందన్నారు . ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల మహేందర్ రెడ్డి

బషీరాబాద్ నవంబర్ 30 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ పి శంకర్ ని శనివారం రోజు పోలీస్ స్టేషన్ నందు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల మహేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మోహన్, పట్లోళ్ల రఘునాథ్ రెడ్డి



(ఆర్మీ),మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాల్వా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకారం అందిస్తామని అన్నారు. ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష గ్రీన్ మెడోస్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తా : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

(ప్రజా జ్యోతి) నవంబర్ 30 మేడ్చల్ జిల్లా ప్రతినిధి
దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి. పోచంపల్లి సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి కాలనీ లో నెలకొని ఉన్న మౌలిక వసతులైన రోడ్ల నిర్మాణం, మంజీరా నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి





పరచామని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త కాలనీలు వెలుస్తున్నాయని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని బృహత్ ప్రణాళికతో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష గ్రీన్ మెడోస్ సంక్షేమ సంఘం సభ్యులు అధ్యక్షులు పి.వెంకటేశ్వర గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీరాములు, ఉపాధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి, పి. సుధాకర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి మైసయ్య గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు సాంబశివరావు, అమర్నాథ్, భాస్కర్ రెడ్డి, వి.ఆర్.నాయుడు, మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పదవీ విరమణ పొందిన అధికారులకు వీడ్కోలు వేడుక

### సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి,నవంబర్ 30 (ప్రజాజ్యోతి):
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ శనివారం,30 నవంబర్ 2024న, కమిషనర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో పదవీ విరమణ చేస్తున్న ముగ్గురు అధికారులకు గౌరవప్రదమైన వీడ్కోలు పలికింది.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్,శాఖకు ఎనలేని సేవలందించిన అధికారులను సత్కరించారు.



కమీషనర్ పదవీ విరమణ పొందిన అధికారులకు వారి పెన్షన్ పత్రాలను అందించారు,వారి నిబద్ధత మరియు అంకితభావానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అధికార పరిధిలో శాంతిభద్రతలను నిర్ధారించడంలో వారి పాత్రను మరియు డిపార్ట్‌మెంట్ ఎదుగుదల, సమర్ధతకు వారి గణనీయమైన సహకారాన్ని ఆయన ప్రశంసించారు.పదవీ విరమణ తర్వాత ఆరోగ్యకరమైన,సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి వారిని ప్రోత్సహిస్తూ,వారి కుటుంబాలు,అభిరుచులు, సమాజ సేవకు సమయాన్ని కేటాయించాలని,వారి విస్తృత అనుభవాన్ని సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.పదవీ విరమణ చేస్తున్న అధికారులు వారి కుటుంబ సభ్యులు,సహోద్యోగులతో కలిసి వెచ్చని,భావోద్వేగ వీడ్కోలు వాతావరణాన్ని సృష్టించారు.జే టి సహా సీనియర్ అధికారులు.కార్యక్రమంలో సీపీ (ట్రాఫిక్) డి. జోయల్ డేవిస్, ఐపీఎస్,ఎస్బీ డీసీపీ సాయిశ్రీ, ఎస్బీ ఏడీసీపీ రవికుమార్,హెచ్క్యూఆర్టీఎస్ ఏడీసీపీ సమీర్,ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, ఆర్ఐ నాగార్జున,ఏఎస్ఐ, కో–ఆపరేటివ్ సొసైటీ ఇంచార్జి జి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ప్రశంసలు,శుభాకాంక్షలు.కమిషనరేట్‌లో పదవీ విరమణ పొందుతున్న అధికారులకు ఆదర్శప్రాయమైన సేవలందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,వారి పదవీ విరమణ శాంతియుతంగా సాగాలని అవినాష్ మహంతి తెలిపారు.

# కెసిఆర్ ట్రాప్ లో పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

చొప్పదండి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):

కెసిఆర్ ట్రాప్ లో పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ అన్నారు. శనివారం "ప్రజాజ్యోతి" తో మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల కుటుంబ పాలనలో ప్రజలు విసుగుచెంది కాంగ్రెస్ వైపు చూశారని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు, మేనిఫెస్టోలో ఇచ్చిన ఇతర హామీలు అన్ని అమలు చేయాలన్నారు. కెసిఆర్ ,కేటీఆర్ పై విమర్శలు మాని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో శ్రద్ధ చూపాలని సూచించారు. మహిళలకు బస్సు సౌకర్యం తప్ప మిగతా గ్యారంటీలేవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. రుణమాఫీ 40 శాతం మాత్రమే అయిందనీ, రైతు భరోసా మరిచారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా అదనంగా తులం బంగారం హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తయిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఎంతమందికి ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో వరంగల్, తుక్కుగూడ సభల్లో సన్నధాన్యానికి మాత్రమే కాదు ప్రతి పంటకు బోనసిస్తామని హామీ ఇచ్చారన్నారు. నిరుద్యోగుల నోటిఫికేషన్లు ఏమయ్యాయని, లాప్ టాప్ లు ,స్కూటీల సంగతి ఏంటిఅని ప్రశ్నించారు. పెన్షన్లు రు. 2000 నుంచి రూ.4వేలకు పెంచుతామని మాటతప్పారని, మహిళలకు నెలకు రు. 2500 జాడే లేకుండా పోయిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సక్రమ పాలన అందించాలని కేసీఆర్ ట్రాప్ లో పడవద్దని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పరస్పర విమర్శలతో నాలుగు కోట్ల ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని హితవు పలికారు. నాయకులకు ప్రజలే దేవుళ్ళని ఆ విషయం విస్మరించరాదని గుర్తు చేశారు. గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు చనిపోతే ప్రభుత్వ స్పందన సరిగ్గా లేదన్నారు. ఏబిసిడి వర్గీకరణ అంశంపై అమలుకు హామీ ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయం గా రాష్ట్రంలో బిజెపి ఎదిగిందని అన్నారు.



# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన

## ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ నవంబర్ 30(ప్రజా జ్యోతి)

బాల శక్తి మెగా ఆధ్వర్యంలో శ్రీ.చైతన్య విద్యాసంస్థల సౌజన్యంతో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతుల విద్యార్థులకు వాలీబాల్ పోటీలను





స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు జాతీయ, రాష్ట్ర స్థాయి లో క్రీడాల్లో రాణించిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు ూట్లాడుతూ.విద్యార్థులు, క్రీడాకారులు నైపుణ్యత పై దృష్టి పెట్టి రాణించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక నిధులను కేటాయించడం జరిగిందన్నారు.అలాగే ఒలంపిక్స్ లో, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని క్రీడారంగంలో చాటేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు. సుల్తానాబాద్ మండలం క్రీడలకు పుట్టినిల్లు అని,గర్రెపల్లి లో వాలీబాల్ క్రీడాలను నిర్వహించడం అభినందనీయమని, తమకెంతో గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉ ంటానని, వారికి తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం ఉపాధ్యాయులు క్రీడాకారులు, విద్యార్థులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన కళాయాత్రలో సాంస్కృతికసారథి బృందం

చొప్పదండి ,నవంబర్ 30 ( ప్రజా జ్యోతి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా సాంస్కృతిక సారధి కళాకారులు ఆట,పాట నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు,6గ్యారంటీల అమలు పై ప్రదర్శనలు ఇచ్చారు.



జిల్లాకలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారధి కళాబృందం కార్యక్రమాలు నిర్వహిస్తోంది. చొప్పదండి మండలం కోనేరుపల్లి,కాట్నపల్లి,సాంబయ్యపల్లి గ్రామాలలో ప్రభుత్వం సంక్షేమ పథకాలనూ వివరిస్తూ ఆట,పాటలతో అలరించారు. కళాకారులు దుర్గమురళి,వొళ్ళల వాణి,కైదీ తిరుపతి,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,పుల్ల శ్రావణ్,గసికంటి సంధ్య,పంతంగి అర్చన,చిలుమల రాధా,కంసాని ఉ దయ,సోనీ పటేల్,నవాజ్ తదితర గ్రామాల ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతు పండుగ

చొప్పదండి ,నవంబర్ 30 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు పండుగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో



మండల వ్యవసాయ అధికారి వి .వంశీకృష్ణ , వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ సమావేశం

చొప్పదండి, నవంబర్ 30 ( ప్రజాజ్యోతి):

మండల విద్యాధికారి కార్యాలయంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్లతో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాస్ దీక్షితుల మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పలు సలహాలు సూచనలు చేశారు. విద్యార్థులకు వడ్డించేకంటే ముందు విద్యార్థుల కమిటీ, ఉపాధ్యాయులు టెస్ట్ చేయాలని తెలిపారు. విద్యార్థుల నమోదు కార్యక్రమం అలాగే వారి వివరాలు పూర్తిగా ఎంటర్ చేయాలని , ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వెంటనే చేసుకోవాలని తెలియజేశారు. అపార్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల వివరాలు అన్ని సక్రమంగా ఉంటే అపార్ ఐ డి క్రియేట్ చేయాలని పేర్కొన్నారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వే డిసెంబర్ 4వ తేదీన మండలంలోని రెండు పాఠశాలల్లో (నవోదయ, ఆదర్శ పాఠశాల) ఆరు, తొమ్మిది తరగతులకు నిర్వహిస్తారని తెలిపారు.దానికి సన్నద్ధత కావాలని సూచించారు.

విద్యార్థుల మార్కులను వారికి పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని తెలియజేశారు.

కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.



# నీతి,నిజాయితీతో విధులు నిర్వర్తించాలి

## విధుల్లో చేరిన 349 మంది నూతన కానిస్టేబుళ్ళ

## పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



కరీంనగర్ క్రైం, నవంబర్ 30,ప్రజాజ్యోతి,

తొమ్మిది నెలలు ట్రైనింగ్ పూర్తి చేసుకొని డ్యూటీలో చేరుతున్న కానిస్టేబుళ్లు నీతి,నిజాయితీతో విధులు నిర్వర్తించాలని పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు.కరీంనగర్ కమిషనరేట్ కి నూతనంగా భర్తీ అయిన 349 మంది సివిల్ కానిస్టేబుళ్లు, పురుషులు 150 మంది, మహిళలు 86 ఎం,ఏ ఆర్ కానిస్టేబుళ్లు పురుషులు 95,మహిళలు 18 మంది శనివారం విధుల్లో చేరారు,ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విధుల్లో చేరే నూతన కానిస్టేబుళ్లకు



కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి శనివారం బ్రీఫింగ్ నిర్వహించారు,ట్రైనింగ్ ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లను కేటాయించడం జరిగిందన్నారు,ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలన్నారు.తెలియని విషయాలని సీనియర్ల ద్వారా నేర్చుకోవాలన్నారు.ఇప్పుడు నేర్చుకునే అంశాలే రాబోయే 30 సంవత్సరాల తమ సర్వీస్ లో ఉ పయోగపడతాయని అన్నారు. పోలీస్ ఉద్యోగం పోలీస్ యూనిఫామ్ ఎంత కష్టపడ్డారో ధరించాక అంతే భాద్యతగా వ్యవహరించాలన్నారు.క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు.నిజాయితీగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ట్రైనింగ్ లో వారు కనబరిచిన ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయించామని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ ,ఏ వో మునిరామయ్య , ఏసీపీ లు శ్రీనివాస్ , విజయకుమార్ ఆర్ ఐ లు రజినీకాంత్ , జానీమియా , కుమారస్వామి , శ్రీధర్ రెడ్డి లు మినిస్టీరియల్ సూపెరింటెండెంట్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ ఎన్.సి.సి క్యాంపుకు ఎంపికైన ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు

కరీంనగర్ బ్యూరో,నవంబర్ 30, (ప్రజాజ్యోతి)

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి దేశభక్తి పట్ల అవగాహన కల్పించడమే కాకుండా సమాజ హితమైన కార్యక్రమాలలో



పాల్గొనేందుకు చేయూత నివ్వాలని తద్వారా వారికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు దేశం పట్ల నిర్వర్తించే బాధ్యతలను, వారికున్నటువంటి హక్కులను స్పష్టంగా తెలియపరిచినట్లయితే వారు సమాజంలో ప్రగతి ప్రధానంగా పయనించడమే కాకుండా ఇతరులకు సహాయం చేసిన వారవుతారని చెప్పారు. ఎన్.సి.సి. లోని కార్యక్రమాలు చాలాఅద్భుతమైనవని,స్ఫూర్తిదాయకమని వారు కొని ఆడారు.పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన సాంఘిక ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ విషయాలను సమగ్రంగా తెలియపరుస్తూ సమాజ బాధ్యత వైపు ప్రేరేపిస్తున్నామని చెప్పారు. పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న ఎన్.సి.సి కార్యకలాపాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహింపబడే కార్యక్రమాలకు ఎంపిక చేస్తూ దేశానికి భవిష్యత్తును అందిస్తున్నామని చెప్పారు.

ఈ క్రమంలో పాఠశాలకు చెందినటువంటి పీ. ప్రసన్నకుమార్ 9వ తరగతి మరియు బి.సహస్ 9వ తరగతి త్వరలో అసెంబ్లీలో నిర్వహించబోయే జాతీయస్థాయి ఎన్.సి.సి క్యాంపుకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయం అని వారు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి ముందస్తు అభినందనలను తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వారి ఇరువురికి శుభాభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# పదవి విరమణ అధికారులకు ఘనంగా వీడ్కోలు

గోదావరిఖని , నవంబర్ 29 (ప్రజాజ్యోతి)

పదవీ విరమణ పొందుతున్న సింగరేణి అధికారులకు తోటి అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.శనివారం ఆర్ జీవన్ సీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి జీఎం లలిత్ కుమార్ హాజరై పదవి విరమణ పొందుతున్న ఏరియా సర్వే ఆఫీసర్ ప్రభాకర్,జీయం కార్యాలయం పివో.ఎ,డిప్యూటి సూపరిండెంట్ విటివి రాజశేఖర్ కు శాలువా కప్పి పూలమాల తో సత్కరించారు.జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ వారు క్రమశిక్షణతో,స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని,పదవి విరమణ అనేది అనివార్యమన్నారు.ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని,వారి శేష జీవితం సుఖ శాంతులు ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెప్టి జియం గుప్త,క్వాలిటి జియం బైద్య,యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్,సిఎంఓఐ అధ్యకుడు కోలా మల్లేష్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఎఐటియుసి ప్రతినిది రాజు,ఎజియం ఐఇడి ఆంజనేయులు,ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్,కుమార స్వామీ,సీనియర్ పిఒ హనుమంత రావు,డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి,సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్ కుమార్,హన్మంతరావు,పర్చేజ్ అధికారి భీమ్లా,ఐటి అధికారి రాజేష్ పాల్గొన్నారు.



# ఓపెన్ 10th ఓపెన్ ఇంటర్ అడ్మిషన్స్ కి చివరి తేదీ 11 డిసెంబర్

## భక్తు విజయ్ కుమార్

చొప్పదండి, నవంబర్ 30 ( ప్రజా జ్యోతి):

ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చేయడానికి చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్సలెంట్ హై స్కూల్ లో అడ్మిషన్స్ జరుగుతున్నాయని కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ శనివారం



ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాల కోసం 11-12-2024 వరకు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సర్టిఫికెట్ పై చదువులకు, ప్రమోషన్స్ కి అర్హులు.

చదువుకునే వారికి సువర్ణ అవకాశం కల్పించబడిందని తెలిపారు.%ూాజ% కి ఫోటో, ఆధార్ కార్డు, %ఒజ% ఒరిజినల్, క్యాస్ట్, సెల్ నంబర్, ఇంటర్ కి ఫోటో, ఆధార్, %ూాజ% మెమో, క్యాస్ట్, సెల్ నెంబర్ కావాలని తెలిపారు.పూర్తి సమాచారం కోసం ఎక్సలెంట్ హై స్కూల్ 9848947288 ,9652608597 నంబర్ లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

సుల్తానాబాద్,నవంబర్ 30 ( ప్రజా జ్యోతి) :

అక్టోబర్ 30న కరీంనగర్ జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 14 సంవత్సరాల బాలుర సెపక్ తక్రా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం.



కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి డిసెంబర్ 1, 2 వ తేదీలలో కామారెడ్డి జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా,శారీరక ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని,క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం తథ్యం

చొప్పదండి ,నవంబర్ 30 (ప్రజా జ్యోతి):

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగిస్తుందని చొప్పదండి మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకుడు గుర్రం రాజేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతున్నదని ప్రశంసించారు. చొప్పదండి మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ అయిందని, రైతు భరోసా కూడా త్వరలో అందుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలు అమలు అవుతున్నందున ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం చేకూరుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# వాహనం టైరు కింద పడి పాప మృతి

సుల్తానాబాద్, నవంబర్ 30( ప్రజా జ్యోతి):

ఓ వాహనం ట్రాలీ చిన్నారి నవ్వులను చిదిమేసింది. వాహనం టైరు కింద పడి చిన్నారి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో రోడ్డుపై ఆడుతున్న పాప క్షణాల్లో అనంత లోకాలకు వెళ్లిపోయింది. రోజు మాదిరిగానే ఉదయం లేచిన చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రక్కనే ఉన్న ట్రాలీని రివర్స్ తీస్తుండగా ప్రమాదవశాత్తు దాని టైర్ల కింద పడి రఫీనా అనే ఏడాది పాప అక్కడికక్కడే మృతి చెందింది. ఉదయం లేచి ఆడుకుంటున్న పాప ఒక్కసారిగా మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పొట్టకూటి కోసం పాప తండ్రి రాజ్ మహ్మద్ దుబాయిలో జీవనం కొనసాగిస్తుండగా, రోజులాగే తల్లి ఖరీదా ఇంట్లో పనిచేసుకుంటుంది. రఫీనా ఇంటిముందు ఆడుతుండగా, ఇంటి దగ్గరలో ఉండే షకీల్ అనే వ్యక్తి తన వాహనం ట్రాలీ వెనుకకు తీసే క్రమంలో ఆడుకుంటున్న పాపను చూడకుండా వాహనం పైనుంచి నడపడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.



## మేకల కవితకు నివాళులు అర్పించిన న్యూడెమోక్రసీ నేతలు

టేకులపల్లి/ నవంబర్ 30 ( ప్రజాజ్యోతి) : టేకులపల్లి మండలం పాతర్లగడ్డ గ్రామ నాయకులు కామ్రేడ్ మేకల భద్రయ్య సతీమణి మేకల కవిత ఐదు రోజుల కిందట అనారోగ్యంతో మరణించారు. శనివారం సిపిఐ ఎంఎల్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, కవితకు నివాళులర్పించారు. అనంతరం మండల నాయకులు పెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి



అవునూరి మధు లు మాట్లాడుతూ కామ్రేడ్ మేకల భద్రయ్య కుటుంబం ఈ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిన దాంట్లో ఆ కుటుంబం పాత్ర మరువలేని వారు అన్నారు. ఎన్ని పార్టీలు రంగులు జెండాలు మారిన ఆ కుటుంబం న్యూడెమోక్రసీ జెండా కిందనే కొనసాగింది అని అన్నారు .ఈ ప్రాంతంలో జరిగిన పార్టీ న్యాయ పోరాటాలకు నాయకత్వం వహించిన నాయకత్వానికి మీ కుటుంబం అండగా నిలబడిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వీర బ్రహ్మాచారి, న్యూడెమోక్రసీ మండల నాయకులు సమ్మయ్య, వినోద్, రాజు, రమేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్ తుంపాటి ఆగస్టిన్ కు సన్మానం

### ఫాదర్ మీ సేవలు మరువలేనివి
### చర్చి నూతన ఫాదర్ తాళ్ళ సుధాకర్ నియామకం

టేకులపల్లి/నవంబర్ 30 ( ప్రజాజ్యోతి) : మండలంలోని ఆర్.సి. ఎం చర్చి ఫాదర్ తుంపాటి అగస్టిన్ చర్చి భక్తులు, సులానగర్ గ్రామం పెద్దలు ఘనంగా శాలువాతో, పూలమాలలు వేసి వారిని సన్మానించారు. నూతనంగా చర్చి ఫాదర్ గా నియమితులైన తాళ్ళ సుధాకర్ ఫాదర్



ను పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఫాదర్ తుంపాటి ఆగస్టిన్ మండలంలోని పలు ప్రాంతాలలో 7సంవత్సరాల 6 నెలలు విలువైన సమయాన్ని భక్తుల కోసం, యేసు నామం కోసం, చర్చిల అభివృద్ధికి కృషి చేశారు. ఫాదర్ తుంపాటి ఆగస్టిన్ నేతృత్వంలో క్రైస్తవులు ప్రతి పండుగలు ఘనంగా నిర్వహించుకునేలా భక్తులకు అండదండగా ఉన్నారని వారు తెలిపారు. ఫాదర్ మీ సేవలు మరువలేనివి భక్తులు వారికి కృతజ్ఞతలు తెలిపిన తక్కువే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నుంచి ఫాదర్లు, సంఘ పెద్దలు, యువకులు, గ్రామల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

జూలూరుపాడు / నవంబర్ 30 (ప్రజా జ్యోతి) : ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా 30వ తేదీన జూలూరుపాడు మండలంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి



నాయకులు మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గూగులోతు వంశీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా ఎన్ని సంవత్సరాలు కాలం వెళ్ళద్దిస్తారని ప్రశ్నించారు. విద్యా కమీషనర్ ఊసే లేకుండా పోయిందని అన్నారు. గురుకులాలు సంక్షేమ హాస్టల్ జిల్లా పరిషత్ పాఠశాలలో తరచు ఫుడ్ పాయిజన్ కావడం కొన్ని సందర్భాల్లో పిల్లల ప్రాణాలు సైతం పోతున్నాయని, నాణ్యత లేని భోజనం పెడుతూ పిల్లల ప్రాణాలు తీస్తున్నారని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు తిరుమల పవన్, శ్రీకాంత్, చింటూ, వంశీ, పవన్, సురేష్, రవి, కిషోర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడి దశదినకర్మ లో జిసిసి, మాజీ యూనియన్ ప్రెసిడెంట్, రాము నాయక్

లక్ష్మీదేవిపల్లి / నవంబర్ 30 ( ప్రజాజ్యోతి) : లక్ష్మీదేవి పల్లి మండలంలోని కారుకొండ రామవరం గ్రామం లోవైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తన సోదరుడు వాల్యా నాయక్ అకాల మరణం పట్ల వారి కుటుంబానికి తీరని లోటు అంటూ జిసిసి ఎక్స్ యూనియన్ ప్రెసిడెంట్ బాదావత్ రాము నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే సోదరుడి దశదిన కర్మల్లో పాల్గొని చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి మారాలి .. కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్.

జూలూరుపాడు/ నవంబర్ 30 (ప్రజా జ్యోతి) : ప్రజా సమస్యల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి మారాలని కేంద్ర కమిటీ సిపిం సభ్యులు వెంకట్ అన్నారు.శనివారం మండల పరిధిలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల 9వ మహాసభను ఆయన ప్రారంభించారు.తొలుత జెండా ఆవిష్కరణ చేసిన ఆయన సిపిఎం పార్టీలో పని చేసిన ఉద్యమకారులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభను ఉద్దేశించి వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పలు విమర్శలు చేశారు. మోడీ ప్రభుత్వం ఆదానిని వెనకేసుకొస్తుందని , కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని, దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఆదానీ ప్రవర్తిస్తుంటే కనీసం మోడీ ఖండించడం లేదని ఆదానీ వెనుక మోడీ ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు. మోడీ ,ఆదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ కూడా వేయడం లేదని సిబిఐ ఎంక్వైరీ కి ఆదేశించడం లేదని అర్థమవుతుందని అన్నారు. భారతదేశ ప్రతిష్టను దిగదార్చిన ఆదానిని వెనుకేసుకు రావడం చాలా దురదృష్టకరమని అన్నారు. తెలంగాణకు ఫ్యాక్టరీలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం మాటలు నీటీ మూటలు అయినాయన్నారు. మోడీతో సమావేశమైన తెలంగాణ బిజెపి నాయకులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తెలంగాణ రాష్ట్రం గురించి ఏమి చర్చించారని, రాష్ట్రానికి కనీసం స్టీల్ ఫ్యాక్టరీ కానీ జాతీయ




ప్రాజెక్టును కానీ తెలంగాణ కోసం ప్రత్యేకంగా గ్రాంట్ గాని తీసుకురాలేకపోయారని అన్నారు. తెలంగాణలో 50 శాతం పైగా బీసీలు ఉన్నారని, కులగణన జరుగుతుంటే ఆ ప్రస్తావన మోడీ దగ్గర తీసుకు రాలేదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా తెలంగాణలో మత విద్వేశాలను రెచ్చగొట్టటమే పనిగా పెట్టుకున్నారని ఆయన తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులను విమర్శించారు. లగచర్ల ఘటనపై రేవంత్ సర్కార్ వెనకడు వేయడం ప్రజాస్వామ్య విజయమని అన్నారు . ఏ ప్రభుత్వమైనా ప్రజల అభీష్టం మేరకు పనిచేయాలని అప్పుడే ప్రభుత్వాలు మనుగడ సాధిస్తాయని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వద్దనుకొని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని ఆ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే టిఆర్ఎస్ కు పట్టిన గతి కాంగ్రెస్ కు పడుతుందని అన్నారు. తెలంగాణలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి పేరుతో పరిశ్రమలు పెట్టి లూటీ చేయవద్దని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాడేది ఎర్రజెండా పార్టీలు మాత్రమే అని అన్నారు. ఇక జూలూరుపాడులో కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్నాయని గిరిజనులు, గిరిజనేతరులు మధ్య ఐక్యత ఉండటం లెఫ్ట్ పార్టీల ఘనత అని అన్నారు. ఏజెన్సీ గిరిజన హక్కుల విషయంలో లెఫ్ట్ పార్టీలో నిరంతరం పోరాడుతాయని అన్నారు. చిన్న సన్నకారు రైతుల పక్షాన నిలబడేది ఎర్రజెండాలని అన్నారు. ఈ ప్రాంత సిపిఎం ఉద్యమకారులు గుగులోత్ ధర్మ, కోడెం సీతారాములు, యాసా కొండలరావు, కాసాని లక్ష్మీ లాంటి వాళ్లకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మచ్చ వెంకటేశ్వర్లు, గురునాథం, ఊడల వెంకటేశ్వరరావు, మండల కమిటీ రమేష్, పద్మ ,శ్రీను, రాధాకృష్ణ, ఇస్రా నరేష్, మధు, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన సభకు భారీగా తరలింపు

### 15 బస్సుల్లో తరలి వెళ్ళనున్న మాలలు

ప్రజా జ్యోతి మధిర
హైదరాబాద్ జింఖానా గ్రామంలో డిసెంబర్ 1న జరగనున్న మాలల సింహగర్జనకు మధిర మండలం నుండి 15 బస్సుల్లో మాలలు తరలి వెళ్తున్నట్టు మాల మహానాడు డివిజన్ కన్వీనర్ నల్లపు శేఖర్ పట్టణ కన్వీనర్ బుల్లెద్దు రాజేందర్, నీలం రమేష్, జూపిడి వెంకటేశ్వరరావు, గండమల ప్రసాద్, కౌన్సిలర్



మేడికొండ కిరణ్ కళ్యాణ్, సోమ రవికాంత్, గొర్రెమొచ్చు రమేష్, వేల్పుల శివ , తుమ్మల జీవన్ , గొర్రెముచ్చు బాలస్వామి మాల , తెలిపారు. శనివారం మధిర పట్టణంలో హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింహ గర్జన సభకు తరలి వెళ్ళినందుకు ఇప్పటికే ఆర్టీసీ బస్సులను బుక్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వందల సంఖ్యలో మాలలు కార్లలో రైలులో తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని వారు తెలిపారు. మాలల సింహ గర్జన విజయవంతం కోసం గత పది రోజులుగా మండలంలో విస్తృతంగా పర్యటించి మాలల్లో చైతన్యం తీసుకువచ్చి సింహ గర్జన సభకు తరలి ఏ విధంగా కృషిచేసిన మాల మేధావులకు, వివిధ రాజకీయ పార్టీలో ఉన్న మాల నాయకులకు, మాల ఉద్యోగులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాలలు ఏ కులానికి వ్యతిరేకం కాదని, మాలల హక్కుల సాధించేందుకు, మాలల సింహగర్జన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో మాలల జనాభా అధికంగా ఉన్నా కొన్ని వర్గాలు వారు తక్కువగా ఉన్నట్లు చూపించడాన్ని వారు తప్పు పట్టారు. డిసెంబరు ఒకటన్న సింహగర్జన వచ్చే ప్రతి వాహనానికి బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని వారు కోరారు.

## దుమ్ము కాలుష్యంతో అనారోగ్యం

### రొంపిమల్ల గ్రామ ప్రజలు

మధిర, ప్రజాజ్యోతి ఆర్సీ : మండలంలోని రొంపి మల్లారం మల్లారం సిరిపురం



మరియు ఇతర గ్రామాలలో భారీ వాహనాలు ద్వారా మట్టి కంకరు పెద్ద ఎత్తున తోలకం చేపట్టడం వల్ల స్థానికంగా రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి వాహనాల రాకపోకలు కారణాల రీత్యా పెద్ద ఎత్తున దుమ్ము ధూళి గ్రామాలలోని ఇళ్లలోకి మనుషుల మీదకు చెట్ల మీదకు పడుతుంది దీనివల్ల ఇప్పటికే పలువురు శ్వాసకోశ ఊపిరితిత్తులు సమస్య ఉబ్బసం ఆయాసం వంటి సమస్యలకు గురై ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం వైపు నుండి గాని సంబంధిత కాంట్రాక్టర్ల వైపు నుండి గాని ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం గానీ ప్రజలను అప్రమత్తం చేయడం గానీ ఏ చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలియజేశారు. కేవలం ఒకసారి నీళ్లు చల్లి చేతులు దులుపుకోవడం వాహనాలు వేగంగా వెళ్లడం రోడ్డు ఇబ్బందికరంగా ఉండడం ఈ రోడ్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ద్విచక్ర వాహనదారులకు ఆటోవాలాకు కార్లలో ప్రయాణం చేసే వారికి తీవ్రమైన ఇబ్బంది ఎదురవుతుంది. కాబట్టి వెంటనే రోడ్డు ఏర్పాటు చేయాలని పరిమితి మించిన వాహనాలు ఈ రోడ్లో నడపవద్దని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు శీలం నరసింహారావు డిమాండ్ చేశారు. రొంపిమల్ల గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ రొంపి మల్ల గ్రామ సిపిఎం కార్యదర్శి కాలసాని కృష్ణ పుల్లయ్య మరియు ఇతరులు పాల్గొన్నారు

## కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా గోశాలకు దాణా వితరణ కార్యక్రమం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల కి కార్తీక మాస బహుళ అమావాస్య తిథి పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, మొక్కజొన్నల వ్యాపారులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యులు మరియు స్నేహితుల ద్వారా సేకరించిన రూ. 62,000/-ల విలువ గల గో దాణాను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, గజ్జి సూర్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, సోమారపు సుధీర్ కుమార్, బజ్జూరి





రమణారెడ్డి దంపతులు, చల్లా రమేష్, సోమిశెట్టి లక్ష్మీ నారాయణ, మోతుకూరి భద్రయ్య, సుంకర యెల్లారావు, గోదేశి రమణ, అర్వపల్లి రామకృష్ణ తదితర పెద్దలు, సేవా సభ్యులు పాల్గొనగా, గోశాల భాద్యులు శ్రీ ఓం నారాయణ, కేసా హనుమంతరావు దాతలందరకు ధన్యవాదములు, ప్రస్తుతం గోశాలలో పలు అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ వాటి అభివృద్ధికి నగర ప్రజలు, గోభక్తులు సహకరించాలని కోరుతూ, గోప్రేమికులకు, భక్తులకు, దాతలందరకు ప్రసాదములు వితరణ చేసినారు.

## వినుకొండ కృష్ణకు మట్టా పరామర్శ

సత్తుపల్లి నవంబర్30 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని సదాశివునిపేటకు చెందిన, వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు అవగా,విషయం



తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచనలు ఇచ్చారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, గద్ర సారధి రెడ్డి,రఫీ,కమల్ పాషా తదితరులున్నారు.

## విజయవంతమైన ప్రభుత్వ విద్యాసంస్థల బంద్

టేకులపల్లి / నవంబర్ 30 ( ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ కు పిడిఎస్ యు -ఎస్ఎఫ్ఐ -ఏఐఎస్ఎఫ్ లు పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా శనివారం టేకులపల్లి మండల కేంద్ర, పరిధిలో పీడిఎస్ యు అధ్వర్యంలో బంద్ విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు




బి.భరత్, బి. అరుణ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం రోజురోజుకు నీరుకారి పోతుంది. సమస్యలకు నిలయాలుగా ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పడ్డాయన్నారు. ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పట్టించుకునే వారే లేరు అని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తామని చెప్పిన పాలకులు గురుకులాలలో విషాపు అహారం అందిస్తున్నారని వారు ఆరోపించారు . సమస్యలు బయటి సమాజానికి అందినప్పుడు జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి నచ్చచెప్పుతున్నారు తప్పా పూర్తిగా సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నేటికీ ఏర్పడలేదు. అంటే ప్రభుత్వ విద్య మీద పాలకులు ఏ పాటి దృష్టి సారిస్తున్నారో అర్థం చేసుకోవాలి. తక్షణమే ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించాలి. గురుకులాలలో సమస్యలను పరిష్కరించి, పౌష్టికాహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్, సాయి, కె.సంతోష్, శేఖర్, బి.భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత టాలెంట్ టెస్ట్ లో మొదటి బహుమతిని సాధించిన జడ్.పి.హెచ్.ఎస్ మహదేవపురం విద్యార్థి పస్తం బాలాజి

మధిర ఆర్సి ప్రజా జ్యోతి






తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిన్న జరిగిన లిమధిర మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ,తరగతి విద్యార్థి పస్తం బాలాజి ప్రథమ బహుమతిని సాధించి, లిడిసెంబర్ నెల 11వ తేదీన ఖమ్మంలో జరిగే జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యాడు. మండల స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించిన విద్యార్థి పస్తం బాలాజీని ఈరోజు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేసింది. జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ లో కూడా ప్రతిభ చూపి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అభినందనలు తెలిపిన పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సాధు సమాధానం, ఉపాధ్యాయులు టి. సుబ్బారావు, పోలె. సుధాకర్, ఎం కృష్ణవేణి, ఏ. వినోద్ రావు, వి. రాములు,కె. వేణుగోపాలరావు తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన కిసాన్ కాంగ్రెస్ నాయకులు

కల్లూరు నవంబర్ 30(ప్రజా జ్యోతి): నూతన ఎస్సై తోట నాగరాజు ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించిన కాంగ్రెస్ నాయకు లు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఇజ్జి గాని శ్రీలత కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ మండల కిసాన్ ఉపాధ్యక్షులు యలమారెడ్డి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కూరలు (భోజనం) బాగుంటున్నాయా..!

- ఆదర్శ హాస్టల్ ను సందర్శించిన అధికారుల బృందం
- నాణ్యమైన సరుకులనే వాడాలి
- ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్:నవంబర్30(ప్రజాజ్యోతి)
నాణ్యమైన భోజనం పెడుతున్నారా ..కూరలు మంచిగున్నాయా ..హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా.. అంటూ మండల అధికారుల బృందం విద్యార్థులను అడిగి



తెలుసుకున్నారు. శనివారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో ఆదర్శ హాస్టల్‌ను సందర్శించారు. ముందుగా హాస్టల్‌లో పిల్లలకు వాడుతున్న నిత్యవసర సరుకులను, బియ్యమును పరిశీలించారు. అలాగే హాస్టల్ పరిసరాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని సూచించారు. కల్తీ లేకుండా క్వాలిటీ సరుకులనే వాడాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. కూరగాయలను నిల్వ ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అలాగే విద్యార్థులు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థులు ఇబ్బందులు పడితే మండల అధికారుల బృందానికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారుల బృందం భోజనం చేశారు. భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఖాజా మొయినుద్దీన్, సత్య ప్రకాష్, రవి, జితేందర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 30 అడుగుల భారీ శివలింగం వేసిన రామకోటి రామరాజు సన్మానించిన

### మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి రామకోటి రామరాజు భక్తి కళానైపుణ్య అమోఘం

రాయపోల్ జనవరి 30 ప్రజా జ్యోతి
కార్తీకమాసం చివరిరోజు సందర్భంగా రామాలయంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 30 అడుగుల భారీ శివ లింగాన్ని అత్య అద్భుతంగా చిత్రించిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి



రామరాజును మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి దేవాలయంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించి అనంతరం 30 అడుగుల శివలింగాన్ని తిలకించి రామకోటి రామరాజు కళా నైపుణ్యం అమోఘం అని కొనియాడారు. ఆధ్యాత్మక కళ అనేది అందరికీ రాదని, వచ్చిన కూడ ఈ విధంగా కళ రూపకంగా సేవా చేసుకోవడం అయన భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య గారి శేఖర్, గోలి సంతోష్, గంగిశెట్టి వెంకటేశం వాసవి సభ్యులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్ లో సినీతారలు మోడల్స్ సందడి

- ఆకట్టుకున్న హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్ 2024

బంజారాహిల్స్, నవంబర్30(ప్రజాజ్యోతి) :
బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ హోటల్ లో సినీతారలు, ప్రముఖ మోడల్స్ సందడి చేశారు. శనివారం ప్రారంభమైన హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్ అందరిని అ వి ం త ం గా ఆకట్టుకుంది. శ్రీ ఆదిత్య లగ్జరీ వాన్టేజ్ సమర్పణలో రెండు రోజుల ప్రదర్శనలో భాగంగా మొదటి రోజు థీమ్ లతో ప్రముఖ డిజైనర్ అర్జెంటుమ్ ఆర్ట్స్ రాజ్ దీప్ రణవత్ తీర్చిదిద్దిన డిజైనర్



దుస్తులను మోడల్స్ ర్యాంపుపై క్యాట్ వాక్ చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ర్యాంపును అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రదర్శనలో భాగంగా డిజైనర్లు లక్ష్మీరెడ్డి, వస్త్రలేఖ, మంగళగౌరి, ఆదరణ, విశిష్ట గోల్డ్ డైమండ్స్, యక్షి దీప్తి రెడ్డి, అంజలీ అర్జున్ కపూర్ ప్రముఖ డిజైనర్స్ లకు చెందిన డిజైన్ కలెక్షన్స్ ప్రముఖ సినీ తారలు మానస వారణాసి, సీరత్ కపూర్, ప్రజ్ఞ అయ్యగరి, మాళవిక మోహన్, నేహా శెట్టి షో స్టాపర్స్ గా మెరిచారు. ఈ ప్రదర్శనలో మోడల్స్ అందరిని మెప్పించి సందడి చేశారు. దాదాపు 16 మంది డిజైనర్లు రూపొందించిన సరి కొత్త డిజైన్లను ఈ రెండు రోజులు ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు ముంబై ఢిల్లీ ప్రాంతాలకు చెందిన మోడల్స్ పలువురు ర్యాంపుపై వాక్ చేసి తమ అందాలతో అందరిని ఆకట్టుకున్నారు.

## అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్ నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది. ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్‌పై లిక్విడ్ అటాక్ చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

# పాత్రికేయుల సమస్యలపై పోరుకు సన్నద్ధం కావాలి

## –టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు

హైదరాబాద్, నవంబరు 30(ప్రజాజ్యోతి): జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయడమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)



ప్రత్యేకమని, సమస్యలపై పోరాటానికి సన్నద్ధం కావాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టులంతా సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ ఉప్పల్ నియోజకవర్గం సమావేశం నాగార్జున నగర్ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. ఈ సంఘంలో సభ్యులుగా చేరే ప్రతీ జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక్కడ చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు సాధించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు యావత్ జర్నలిస్టులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని ఆయన గుర్తుచేసారు. జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రా లలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని






తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్న లిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో సైతం అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఇతర జర్నలిస్టు యూనియన్లకు భిన్నంగా ఫెడరేషన్ పనిచేస్తుందని, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక సంఘం అని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా తమను తమ సంఘాన్ని బోలోపేతం చేసుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, ఎస్ కే సలీమా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, పటేల్ నర్సింహులు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వేంపల్లి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు యావపురం రవి, కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకుడు మల్లేష్, మల్కాజిగిరి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మేడ్చల్ నియోజకవర్గ నాయకుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్ నియోజకవర్గ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

ఉప్పల్ టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగి కృష్ణ, కార్యదర్శిగా రామచంద్ర మూర్తి, కోశాధికారిగా నరేష్ లతో పాటు 13 మంది సభ్యులతో ఉప్పల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# డీప్‌ఫేక్‌ను అడ్డుకోవాల్సిందే..

మొదటిపేజీ తరువాయి..

ప్ ఫేక్ ల వల్ల విపరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, మంచి కోసం ఉపయోగించాల్సిన ఏఐ టెక్నాలజీలను చెడు కోసం వినియోగిస్తున్నారని ప్రముఖ పాత్రికేయుడు, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో డేటా సైన్స్ సమిట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఐపీఎస్ అధికారులు, ప్రొఫెసర్లు, ఏఐ నిపుణులు నవంబర్ 29న నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులను దెబ్బతీయడం కోసం డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారని, ఏఐ ద్వారా ముఖాలను మార్చడం, సెలెబ్రిటీల వాయిస్ తో ఇతర వ్యాఖ్యలు చేసేలా ఏఐ ద్వారా సృష్టించడం జరుగుతూ ఉన్నాయన్నారు సుధాకర్ ఉడుముల. సినీ నటుల దగ్గర నుంచి రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారులు, ఎవరినైనా సరే ఈ డీప్ ఫేక్ ల ద్వారా ఫేక్ వార్తలను సృష్టించడం వీలవుతుంది. ఒకప్పుడు డీప్ ఫేక్ లను గుర్తించడం కాస్త సులువుగా ఉండేది.. కానీ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, సాఫ్ట్ వేర్ కారణంగా ఏది డీప్ ఫేక్, ఏది ఒరిజినల్ అని కనుగొనడం కష్టంగా మారిపోతోంది. ఏఐని మంచి కోసం ఉపయోగించకుండా చెడు కోసం ఉపయోగిస్తూ ఉండడమే ఈ పరిణామాలకు కారణమవుతోందన్నారు. సెలెబ్రిటీల పరువు తీయడానికి, కొందరిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దాడులు చేయడానికి, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఈ డీప్ ఫేక్ లను ఉపయోగిస్తూ ఉన్నారు. డేటా సైన్స్ సమ్మిట్‌ను బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గారెత్ ఓవెన్ ప్రారంభించారు. కీనోట్ స్పీకర్ గా లారా బాల్డ్విన్, దక్షిణాసియా సైబర్ లీడ్, బ్రిటిష్ హై కమిషన్ వ్యవహరించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీప్ ఫేక్ వీడియోలు సోషల్ మీడియా నుండి మెయిన్ స్ట్రీమ్ మీడియాలోకి వచ్చేయడం కూడా ఆందోళన కలిగిస్తోంది. దీనిపై ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు ఫేస్ బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ కూడా చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సోషల్ మీడియా సైట్స్ 'ఇన్ బిల్ట్ డీప్ ఫేక్ డిటెక్షన్ అల్గారిథమ్' ను తీసుకుని వస్తే వీటిని కట్టడి చేయడం సులభం అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఈ డీప్ ఫేక్ వీడియోలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి కాబట్టి బాధ్యత తీసుకోవాల్సింది కూడా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లదే. ఏఐ ని రెగ్యులేట్, ఎడ్యుకేట్, డిటెక్ట్ విషయంలో



సమిష్టి కృషి అవసరం. భారతదేశంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడం కోసం ఫ్యాక్ట్ చెకర్లు మిస్ ఇన్ఫర్మేషన్ కాంబాట్ అలయెన్స్ ను స్థాపించారు. ఇందులో భాగంగా డీప్ ఫేక్ అనాలసిస్ యూనిట్ ను కూడా తీసుకొచ్చారు. ఎవరికైనా డీప్ ఫేక్ మీద అనుమానాలు ఉంటే ఈ యూనిట్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చు. భారత్ లో ఫ్యాక్ట్ చెకింగ్ కు సరైన తోడ్పాటును అందించడం లేదు. మీడియా లిటరసీలో భాగంగా డీప్ ఫేక్ అంటే ఏమిటి, అవి ఎలాంటి ప్రమాదాలకు కారణమవుతాయి లాంటి వివరాలను అందించే కార్యక్రమాలను ప్రభుత్వాలు చొరవ తీసుకుని ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. లావోస్, కంబోడియా లాంటి దేశాల్లో కూర్చొని భారతదేశంలోని పిల్లలు కిడ్నాప్ అయ్యారు, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారు అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సైబర్ నేరగాళ్లు డీప్ ఫేక్ ఆడియో, వీడియోలను వాడుతూ మోసాలకు తెగబడుతూ ఉన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. డీప్ ఫేక్ లు ఎన్నో మోసాల్లో భాగమయ్యాయి, మీడియాలోకి చొచ్చుకొస్తున్నాయి. ఎన్నికల ఫలితాలను మార్చే ప్రమాదం కూడా ఉంది. డీప్ ఫేక్ లను వాడి అసభ్యకరమైన వీడియోలను కూడా సృష్టిస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా మన వీడియోలను ఎవరైనా డీప్ ఫేక్ చేశారా అని కూడా తెలుసుకోవాల్సిన దౌర్భాగ్యం మనకు వచ్చింది. ముఖ్యంగా మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. డీప్ ఫేకింగ్ రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమవుతుంది. ఆర్థికంగా కూడా చాలా ఎంతో మందికి ఇబ్బందులు ఎదురవుతాయి. డీప్ ఫేక్ కారణంగా అటు మంచి, ఇటు చెడు.. రెండూ ఉన్నాయి. రజనీకాంత్ హీరోగా నటించిన వేట్టయాన్ సినిమాలో మలేషియా వాసుదేవన్ పాడినట్లుగా ఏఐ ద్వారా సృష్టించారు. ఇది వాసుదేవన్ కుటుంబం అంగీకారంతో జరిగింది. కానీ అన్ని సందర్భాల్లో ఇలాగే ఉండదు. కొందరు దురుద్దేశపూరితంగా కూడా వ్యవహరించే అవకాశం ఉంది. మంచి ఉద్దేశ్యంతో చేస్తే ఎలాంటి తప్పు లేదని గుర్తుంచుకోవాలి. ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో ఏఐ ద్వారా ఎన్నో సంచలనాలు సృష్టించవచ్చు. ఏఐను ఉపయోగించడంలో ప్రవర్తనా నియమావళి చాలా ముఖ్యం. ఏఐ మేకర్స్ కూడా ఇన్ బిల్ట్ డిటెక్షన్ ను తీసుకుని రావాలి. మీడియాకు చెందిన వారికి కూడా వీటిపై సరైన అవగాహన కల్పించాలి. డీప్ ఫేక్ విజువల్స్ ఉండే లోపాలను ప్రతి ఒక్కరూ గుర్తించేలా అవగాహన తీసుకుని రావాలి. హైవ్, హియా వంటి డీప్ ఫేక్ టూల్స్ గురించి తెలియజేయాల్సి ఉంటుంది. సోషల్ మీడియా దిగ్గజాలు, ప్రభుత్వాలు, ఫ్యాక్ట్ చెకర్స్ కలిసి పోరాటం చేస్తేనే డీప్ ఫేక్ తో సమస్యలను అడ్డుకోడానికి వీలవుతుంది.

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ఆ సబ్ కమిటీ మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్ ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహా ఇటీవల అందజేశారు. అంతకుముందు పలు దఫాలుగా సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఆయా సందర్భంగా.. 317 జీవో కారణంగా నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. దీంతో వివిధ శాఖల నుంచి వివరాలు అందాయి. అన్నింటినీ పరిశీలించి, ఉప సంఘం నివేదికను తయారు చేసింది. దాన్నే ముఖ్యమంత్రికి సమర్పించింది. అయితే.. సబ్ కమిటీ నివేదికను బయటపెట్టాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

### శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ.. నేటిటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు

హైదరాబాద్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36–50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21–35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళ్తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.

## విభజన చట్టం హామీల అమలులో కేంద్రం విఫలం

### ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

వరంగల్, నవంబర్ 30(ప్రజాజ్యోతి): విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్లమెంటులోనే కేంద్రం వెల్లడించింది. మహారాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కాంగ్రెస్ పాత్ర ఏమీలేదు. నగరంలోని బోడగుట్టలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. దీనికి అయ్యే రూ.10 కోట్ల ఖర్చులో రాష్ట్రం నుంచి రూ.5 కోట్లు ఇస్తామని గత ప్రభుత్వం తెలిపింది. కాజీపేటలో రూ.50 కోట్లతో రైల్వే ఓబర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాం. ఈ ప్రాంతం అభివృద్ధికి భారీగా నిధులు ఖర్చు చేశాం. స్థానికులకు 60 శాతం ఉద్యోగాల కోసం పోరాడుతాం. చిరు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ నిర్మించాలి. దత్తాత్రేయ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.

## పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

మొదటిపేజీ తరువాయి..

మొర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంక్షలు విధించారు. ఈజ్గామ్, నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్, చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శు క్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శుక్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

## అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

మొదటిపేజీ తరువాయి..

మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్ నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది. ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్‌పై లిక్విడ్ అటాక్ చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967